# నవతరం

నేటితరం కోసం...

హైదరాబాద్ | శనివారం, జనవరి 10, 2026 | సంపుటి:11 | సంచిక : 261 | పేజీలు: 8 | వెల : రూ.5




శ్రీవారి మెట్టు మార్గంలో చిరుత కలకలం.. రాకపోకలు తాత్కాలికంగా నిలిపివేత

## ఏపీకి పెట్టుబడులు రావడానికి 3 ప్రధాన కారణాలివే

- పుణే పబ్లిక్ పాలసీ ఫెస్టివల్ కు హాజరైన ఏపీ మంత్రి నారా లోకేశ్
- రాష్ట్రాల అభివృద్ధికి ప్రభుత్వాల కొనసాగింపు అత్యంత కీలకమని వెల్లడి
- ఫిబ్రవరిలో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులకు శ్రీకారం
- అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు వేగంగా అడుగులు



2లో

## ప్రభుత్వ ఉద్యోగులకు రూ.1.02 కోట్ల ప్రమాద బీమా

- ప్రజా ప్రభుత్వ కీలక సంక్షేమ నిర్ణయం
- రెగ్యులర్ ఉద్యోగులందరికీ బీమా వర్తింపు
- ప్రముఖ బ్యాంకర్లతో సంప్రదింపులు పూర్తి
- 5.14 లక్షల ఉద్యోగులకు లబ్ధి
- ఉద్యోగ కుటుంబాలకు ఆర్థిక భరోసా

## గుజరాత్‌లో వరుస భూప్రకంపనలు

- గంటల వ్యవధిలో 12కు పైగా ప్రకంపనలు
- సౌరాష్ట్ర ప్రాంతంలో తీవ్ర భయం
- రిక్టర్ స్కేల్‌పై 2.6--3.8 తీవ్రత నమోదు
- ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు
- ప్రాణ, ఆస్తి నష్టం లేదని అధికారులు స్పష్టం



2లో

# పోలీసులు పట్టుకున్న తర్వాత లొంగిపోయాను

### మావోయిస్టు నేత దేవా

హైదరాబాద్, నవతరం: మావోయిస్టు పార్టీ పీఎల్జీఏ బెటాలియన్ కమాండర్ బాడ్సే సుక్క అలియాస్ దేవా లొంగుబాటు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రూ. 75 లక్షల రివార్డు ఉన్న దేవా, 20 మంది అనుచరులతో కలిసి డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "హిడ్మా మృతి చెందకముందే పార్టీ పతనం ప్రారంభమైంది. అడవిలో ఉండి పోరాటం చేయడం ఇప్పుడు నిరర్థకం. మారుతున్న కాలంతో పాటు ప్రజల మద్దతు కూడా కరువైంది" అని కుండబద్దలు కొట్టారు. మావోయిస్టు నాయకత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల కేడర్‌లో తీవ్ర అసంతృప్తి నెలకొందని ఆయన వెల్లడించారు.







# మన భూములపై ఆయన ఫొటో ఏంటి?

- తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో సీఎం చంద్రబాబు పర్యటన
- రాజముద్రతో కూడిన 'మీ భూమి - మీ హక్కు' పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ ప్రారంభం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూములు కాజేసేందుకు గత ప్రభుత్వం కుట్ర పన్నిందన్న చంద్రబాబు
- వివాదాస్పద చట్టాన్ని రద్దు చేస్తూనే రెండో సంతకం పెట్టానని వెల్లడి
- ఇకపై భూ రికార్డులను ట్యాంపర్ చేయకుండా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో భద్రత

గత ప్రభుత్వ అస్తవ్యస్త, వివాదాస్పద భూ విధానాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల భూములను కాజేసేందుకే ప్రమాదకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చారని, అందుకే తాను అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని రద్దు చేస్తూ రెండో సంతకం పెట్టానని స్పష్టం చేశారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గంలోని రాయవరంలో 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొందరు రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి, వాటిపై ఉన్న క్యూఆర్ కోడ్, సాంకేతికతను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. "మన పూర్వీకులు కష్టపడి సంపాదించిన, మన స్వార్జితమైన భూమిపై ఆయన (జగన్) ఫొటో ఏమిటి? సరిహద్దు రాళ్లపై ఆయన ముద్రలు వేయడమేంటి? అని గతంలోనే ప్రశ్నించాను. ఇది అహంకారానికి నిదర్శనం" అని విమర్శించారు.

2లో

11 నెలల చిన్నారికి విషమిచ్చి..

## ఉరేసుకుని తల్లి ఆత్మహత్య

కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపం..

- కళ్లముందే కుమార్తె, మనవడు మృతి
- తట్టుకోలేక మృతురాలి తల్లి ఆత్మహత్యాయత్నం
- భర్తను అదుపులోకి తీసుకున్న పోలీసులు



## గ్రీన్‌లాండ్‌పై వెనక్కి తగ్గని ట్రంప్

2లో



- అమెరికాలో విలీనానికి కొత్త ప్రణాళికలు
- గ్రీన్‌లాండ్ ప్రజలకు డబ్బు ఆఫర్ చర్చ
- 6 బిలియన్ డాలర్ల ఖర్చు అంచనా
- డెన్మార్క్ కఠిన సైనిక హెచ్చరిక
- 1952 కాల్పుల నిబంధన ఇప్పటికీ అమల్లోనే



2లో

## సంక్రాంతి అంటే కోడిపందేలే కాదు.. తెలంగాణకు ఆంధ్రా ప్రేమను పంచండి: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- పిఠాపురంలో 'పిఠాపుర సంక్రాంతి మహోత్సవాల'ను ప్రారంభించిన పవన్
- తెలంగాణ సోదరులకు గోదావరి జిల్లాల ఆతిథ్యం రుచి చూపాలని పిలుపు
- చిన్న విషయాలను వైరల్ చేస్తున్నారని, వ్యవస్థను బలోపేతం చేయడానికే వచ్చానని స్పష్టీకరణ
- అధికారంతో సంబంధం లేకుండా చివరి శ్వాస వరకు పిఠాపురానికి సేవ చేస్తానని హామీ



# ఈ నెల 28 నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు

- రెండు విడతలుగా ఏప్రిల్ 2 వరకు పార్లమెంటు సమావేశాలు కొనసాగింపు
- అరుదుగా ఆదివారం రోజున ఫిబ్రవరి 1న బడ్జెట్ సమర్పణ
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సభ ప్రారంభంషెడ్యూల్ వెల్లడించిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

# సంక్రాంతి అంటే కోడిపందేలే కాదు.. తెలంగాణకు ఆంధ్రా ప్రేమను పంచండి: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

తెలంగాణకు ఆంధ్రా ప్రాంత ప్రేమను, ఆతిథ్యన్ని తీసుకెళ్లాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో మూడు రోజుల పాటు జరగనున్న 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాల'ను ఆయన ఇవాళఅబశ్రీశ్రీ మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆంధ్రా పిండి వంటల స్టాళ్లను వారు పరిశీలించారు. అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... "సంక్రాంతికి తెలంగాణ సోదరసోదరీమణులను ఆహ్వానించి, వారికి గోదావరి జిల్లాల ఆతిథ్యం రుచి చూపించాలి. పీఠికాపురం సంక్రాంతి ఉత్సవాలకు చిరునామాగా నిలవాలి" అని ఆకాంక్షంచారు. సంక్రాంతి అంటే కేవలం కోడిపందేలు, జూదాలు కాదని, సంస్కృతీ సంప్రదాయాల కలయిక అని అన్నారు. సరదాలను కాదనడం లేదని, కానీ పండుగ ఆ ఒక్కదానికే పరిమితం కాకూడదని సూచించారు. పిఠాపురం అభివృద్ధిపై మాట్లాడుతూ... "ఏదైనా కూలగొట్టడం తేలిక, కానీ నిర్మించడం చాలా కష్టం. ఒక కూటమిని నిర్మించి, అందరినీ ఏకతాటిపై నడపడం అంత సులభం కాదు. నేను వ్యవస్థను బలోపేతం చేయడానికే వచ్చాను" అని అన్నారు. పిఠాపురంలో చిన్న సంఘటన జరిగినా దాన్ని పెద్దది చేసి వైరల్ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "పిఠాపురంలో కాకి ఈక పడినా ఏదో జరిగిపోయిందని ప్రచారం చేస్తున్నారు. పిల్లలు కొట్టుకున్నా కులాలను అంటగడుతున్నారు. కానీ, పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదు" అని విమర్శించారు. భగవంతుని సంకల్పంతోనే తాను శక్తిపీఠమైన పిఠాపురంలో పోటీ చేశానని, అధికారంతో సంబంధం లేకుండా తన చివరి శ్వాస వరకు ఈ ప్రాంత ప్రజల కోసం పనిచేస్తానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తనను బలోపేతం చేస్తే మరింతగా పనిచేసే శక్తి వస్తుందని ఆయన తెలిపారు.

# గుజరాత్‌లో వరుస భూప్రకంపనలు

గుజరాత్ రాష్ట్రంలో భూప్రకంపనలు ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. రాష్ట్రంలోని సౌరాష్ట్ర ప్రాంతంలో గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు గంటల వ్యవధిలోనే 12 సార్లకు పైగా భూమి కంపించడంతో ముఖ్యంగా రాజ్‌కోట్ జిల్లాలో తీవ్ర ఆందోళన నెలకొంది. వరుసగా సంభవించిన ప్రకంపనలతో ప్రజలు ఇళ్లలో ఉండేందుకు భయపడి బయటకు పరుగులు తీశారు. చాలామంది భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాల్లోనే ఉండిపోయారు. అధికారుల సమాచారం ప్రకారం, ఈ భూప్రకంపనల తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.6 నుంచి 3.8 మధ్య నమోదైంది. తీవ్రత తక్కువగానే ఉన్నప్పటికీ, పదే పదే భూమి కంపించడంతో ప్రజల్లో భయం పెరిగింది. అయితే ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం గానీ, ఆస్తినష్టం గానీ సంభవించలేదని జిల్లా యంత్రాంగం స్పష్టం చేసింది. భూప్రకంపనల నేపథ్యంలో పాత భవనాల్లో పనిచేస్తున్న కొన్ని పాఠశాలలకు అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలుగా సెలవులు ప్రకటించారు. అలాగే శిథిలావస్థలో ఉన్న భవనాలు, పాత నిర్మాణాల్లో నివసిస్తున్న ప్రజలు తాత్కాలికంగా బయటకు రావాలని సూచించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను అప్రమత్తం చేశారు. రాజ్‌కోట్ జిల్లా కలెక్టర్ వివరాల ప్రకారం, గురువారం రాత్రి 8.42 గంటల ప్రాంతంలో తొలిసారిగా భూమి కంపించింది. ఆ తర్వాత అర్ధరాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు పలుమార్లు స్వల్ప తీవ్రతతో ప్రకంపనలు నమోదయ్యాయి. భూకంప కేంద్రం ఉప్లేటా పట్టణం సమీపంలో ఉన్నట్లు గుర్తించామని ఆయన తెలిపారు. ఉప్లేటా, ధొరాజీ, జెత్‌పూర్ తాలుకాల్లో ఈ ప్రకంపనలు ఎక్కువగా అనుభవించినట్లు అధికారులు పేర్కొన్నారు.

# ఈ నెల 28 నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు...

2026 సంవత్సరానికి సంబంధించిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. జనవరి 28 నుంచి ఈ సమావేశాలు జరగనున్నాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. ఈసారి కేంద్ర బడ్జెట్‌ను ఆదివారం రోజున ప్రవేశపెట్టే అవకాశం ఉండటం ఈ సమావేశాల ప్రత్యేకతగా నిలవనుంది. రెండు విడతలుగా సాగే ఈ సమావేశాలు ఏప్రిల్ 2 వరకు కొనసాగుతాయి.

కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు, పార్లమెంట్ ఉభయ సభలను సమావేశపరచడానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారని మంత్రి కిరణ్ రిజిజు తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. "2026 బడ్జెట్ సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఏప్రిల్ 2 వరకు జరుగుతాయి. తొలి విడత సమావేశాలు ఫిబ్రవరి 13తో ముగుస్తాయి. అనంతరం మార్చి 9న సభ తిరిగి సమావేశమవుతుంది. అర్థవంతమైన చర్చలకు, ప్రజలు కేంద్రంగా సాగే పాలనకు ఈ సమావేశాలు అత్యంత కీలకం" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

# ఏపీకి పెట్టుబడులు రావడానికి 3 ప్రధాన కారణాలివే

రాష్ట్రాల అభివృద్ధికి ప్రభుత్వాల కొనసాగింపు ఎంతో కీలకమని, గత ప్రభుత్వ హయాంలో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ల (పీపీఏ) రద్దు వంటి నిర్ణయాల వల్ల చాలా కంపెనీలు భయపడి పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లాయని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సుస్థిర పాలన ఆవశ్యకతను ప్రజలు గుర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. పుణేలోని గోఖలే ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎకనమిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పబ్లిక్ పాలసీ ఫెస్టివల్లో లోకేశ్ కీలకోపన్యాసం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు క్యూ కట్టడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయని లోకేశ్ వివరించారు. "మొదటిది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం. రెండోది 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ణ. పరిశ్రమలతో ఒప్పందం కుదిరిన తర్వాత, ఆ ప్రాజెక్టును మా సొంతదిగా భావించి వేగంగా అనుమతులు ఇస్తున్నాం. మూడోది రాష్ట్రంలో, కేంద్రంలో 'నమో' (నాయుడు, మోదీ) నేతృత్వంలోని డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు అని తెలిపారు.

# 11 నెలల చిన్నారికి విషమిచ్చి.. ఉరేసుకుని తల్లి ఆత్మహత్య

## కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపం..



సరూర్‌నగర్, జనవరి 9 : కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వివాహిత తన 11 నెలల చిన్నారికి విషమిచ్చి, ఆపై తానూ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కళ్లముందే కుమార్తె, మనవడు మృతి చెందడంతో తట్టుకోలేక మృతురాలి తల్లి కూడా అదే ఇంట్లో విషం తీసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. ఆమె పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ హృదయ విదారక ఘటన హైదరాబాద్ సరూర్‌నగర్ పరిధిలోని హస్తినాపురం జడ్పీ రోడ్డులో ఉన్న జయకృష్ణా ఎన్‌క్లేవ్ కాలనీలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా రామన్నపేట్‌కు చెందిన యశ్వంత్‌రెడ్డి (33)కి అదే ప్రాంతానికి చెందిన సుష్మిత (27)తో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. వీరికి అశ్వంత్ నందన్‌రెడ్డి (11 నెలలు) అనే కుమారుడు ఉన్నాడు. యశ్వంత్‌రెడ్డి చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. వచ్చే నెలలో చిన్నారి పుట్టినరోజు ఉండటంతో ఈ నెల 7న సుష్మిత తల్లి లలిత (50) హస్తినాపురానికి వచ్చింది. అదే రోజు బర్త్‌డే వేడుకలకు సంబంధించిన కొనుగోళ్లు కూడా చేశారు. కొంతకాలంగా దంపతుల మధ్య కుటుంబ సమస్యల కారణంగా తరచూ గొడవలు జరుగుతున్నాయని తెలిసింది. ఈ క్రమంలో చిన్నారి పుట్టినరోజు కార్యక్రమం, దానికి అయ్యే ఖర్చుల విషయంలో గురువారం మరోసారి తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ గొడవ అనంతరం యశ్వంత్‌రెడ్డి ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడని పోలీసులు తెలిపారు. తల్లి ఎదుటే భర్త తనను తీవ్రంగా అవమానించాడని భావించిన సుష్మిత తీవ్ర మనస్తాపానికి గురైందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. భర్త వెళ్లిన కొద్దిసేపటికే సుష్మిత బెడ్‌రూమ్‌లోకి వెళ్లి తన కుమారుడికి విషమిచ్చి, ఆపై ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ దృశ్యం చూసిన సుష్మిత తల్లి లలిత తీవ్రంగా కుంగిపోయి విషం తీసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. గురువారం రాత్రి 8 గంటల తర్వాత ఇంటికి తిరిగివచ్చిన యశ్వంత్‌రెడ్డికి భార్య, కుమారుడు వ ు ృ త ్ దే వ ా ల ు గా కనిపించగా.. అత్త అపస్మారక స్థితిలో ఉండటం గమనించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని లలితను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా, తమ కుమార్తె, మనవడి మరణానికి యశ్వంత్‌రెడ్డే కారణమని ఆరోపిస్తూ సుష్మిత పెదనాన్న సంజీవరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆస్తి కోసం సుష్మితను తరచూ వేధించేవాడని, బర్త్‌డే ఖర్చుల కోసం కొంత నగదు ఇచ్చినా ఇంకా డబ్బులు కావాలని డిమాండ్ చేశాడని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. అలాగే, తనకున్న పరిచయాలతో ఇంట్లో ఉన్న సీసీటీవీ ఫుటేజీని యశ్వంత్‌రెడ్డి తారుమారు చేశాడని కూడా కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ వేధింపుల వల్లే సుష్మిత తీవ్ర నిర్ణయం తీసుకుందని వారు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు యశ్వంత్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్టు తెలిపారు.

# ఎంత మంది ఎంత బాధపడినా అమరావతిని బెస్ట్ సిటీగా తీర్చిదిద్దుతా



గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో పండుగలు, సంబరాలు కనుమరుగై ప్రజల ముఖాల్లో నవ్వులు కరవయ్యాయని చంద్రబాబు విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజయవాడలో విజయ ఉత్సవ్, దసరా వేడుకలను ప్రపంచస్థాయిలో నిర్వహించామని గుర్తుచేశారు. ఒకప్పుడు దసరా అంటే మైసూరు, కలకత్తా గుర్తుకొచ్చేవని, ఇప్పుడు విజయవాడ పేరు వినిపించేలా చేశామని అన్నారు. ఆవకాయ అనగానే ప్రపంచవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ గుర్తుకొస్తుందని, భారతదేశంలో ఫుడ్ అంటే ఆంధ్రప్రదేశ్ అనే స్థాయికి మన వంటకాల ఖ్యాతి ఉందని కొనియాడారు. తెలుగు సినిమా వైభవాన్ని ప్రస్తావిస్తూ, 'భక్త ప్రహ్లాద' నుంచి 'బాహుబలి' వరకు తెలుగు చిత్రసీమ ఎన్నో శిఖరాలను అధిరోహించిందని అన్నారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్, శోభన్‌బాబు వంటి మహానటులు కృష్ణా జిల్లా నుంచే వచ్చి చిత్రసీమకు దిక్సూచిగా నిలిచారని, నేడు పవన్ కల్యాణ్, బాలకృష్ణ వంటి వారు దాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. సంపద సృష్టిలో, వ్యాపార చతురతలో కృష్ణా జిల్లా ప్రజలు ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, విశాఖపట్నాన్ని ఏఐ హబ్‌గా తీర్చిదిద్దుతామని, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ద్వారా ఇళ్లలోనే గ్యాస్ తయారుచేసుకునే సాంకేతికతను అందుబాటులోకి తెస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోవని, పర్యాటకం, సాంకేతికతతో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తామని భరోసా ఇచ్చారు. ఈ ఉత్సవాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విజయవాడ ప్రజలదేనని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు.

# శ్రీవారి మెట్టు మార్గంలో చిరుత కలకలం.. రాకపోకలు తాత్కాలికంగా నిలిపివేత

తిరుమల శ్రీవారి మెట్టు నడక మార్గంలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. ఈ మార్గంలోని 400వ మెట్టు సమీపంలో చిరుత సంచరిస్తున్నట్లు కొందరు భక్తులు గుర్తించి, వెంటనే టీటీడీ అధికారులకు సమాచారం అందించారు. దీంతో భద్రతా సిబ్బంది హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.ఐభక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు శుక్రవారం ఉదయం శ్రీవారి మెట్టు మార్గంలో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. మార్గం మొత్తం విస్తృతంగా తనిఖీలు చేపట్టి, చిరుత కదలికలు లేవని నిర్ధారించుకున్న తర్వాత భక్తులను తిరిగి అనుమతించారు. ఈ నేపథ్యంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా కాకుండా గుంపులుగా ప్రయాణించాలని అధికారులు సూచించారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, భక్తులు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. గత కొంతకాలంగా అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల్లో చిరుతలు, ఎలుగుబంట్ల సంచారం తరచుగా నమోదవుతుండటంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే టీటీడీ ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో నిఘాను పటిష్ఠం చేసింది. రాత్రి వేళల్లో భక్తులను గుంపులుగా అనుమతించడం, అటవీ ప్రాంతాల్లో ఆహార పదార్థాలు పడేయవద్దని సూచించడం వంటి జాగ్రత్తలు తీసుకుంటున్న విషయం తెలిసిందే.

# గ్రీన్‌లాండ్‌పై వెనక్కి తగ్గని ట్రంప్

గ్రీన్‌లాండ్‌పై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. ఆర్కిటిక్ ప్రాంతంలో కీలక భౌగోళిక స్థానం కలిగిన గ్రీన్‌లాండ్‌ను ఎలాగైనా అమెరికా ఆధీనంలోకి తీసుకురావాలన్న ట్రంప్ ప్రయత్నాలు మరింత తీవ్రతరం అవుతున్నాయి. ఇప్పటికే "గ్రీన్‌లాండ్‌ను అమ్మే ప్రసక్తే లేదు" అని డెన్మార్క్, గ్రీన్‌లాండ్ ప్రభుత్వాలు స్పష్టంగా ప్రకటించినప్పటికీ, ట్రంప్ వెనక్కి తగ్గడం లేదు. దాన్ని స్వాధీనం చేసుకునేందుకు కొత్త కొత్త వ్యూహాలను పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయంగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ట్రంప్ టీమ్ గ్రీన్‌లాండ్‌ను డెన్మార్క్ నుంచి వేరుచేసి అమెరికాలో విలీనం చేయాలన్న దిశగా ఓ సరికొత్త ప్రణాళికను పరిశీలిస్తున్నట్లు సమాచారం. సుమారు 57 వేల మంది జనాభా కలిగిన ఈ ద్వీపంలో నివసిస్తున్న ప్రజలను నేరుగా ఒప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పలు నివేదికలు వెల్లడించాయి. గ్రీన్‌లాండ్ పౌరులకు భారీగా డబ్బు ఆఫర్ చేసి, అమెరికాలో చేరేందుకు ఒప్పించాలని ట్రంప్ బృందం యోచిస్తున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఈ అంశంపై ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ సంచలన కథనాన్ని ప్రచురించింది. గ్రీన్‌లాండ్ ప్రజలను ఆకర్షించేందుకు ఒక్కొక్కరికి 10 వేల డాలర్ల నుంచి లక్ష డాలర్ల వరకు ఆర్థిక ప్రలోభాలు చూపించే ఆలోచన అమెరికా అధికారులు చేస్తున్నారని ఆ కథనం పేర్కొంది. ఈ ప్రణాళిక అమలైతే దాదాపు 6 బిలియన్ డాలర్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. ఇది గ్రీన్‌లాండ్ స్వాధీనంపై అమెరికా ఎంతగా ఆసక్తి చూపుతోందో స్పష్టంగా తెలియజేస్తోంది. అయితే, ఈ ప్రయత్నాలకు డెన్మార్క్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. గ్రీన్‌లాండ్ తమ భూభాగమని, అక్కడ ఎలాంటి జోక్యాన్ని సహించబోమని డెన్మార్క్ ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. అంతేకాదు, ఆర్కిటిక్ ప్రాంతంలో తమ భూభాగంలోకి ఎవరైనా అక్రమంగా అడుగుపెడితే, ఉన్నతాధికారుల ఆదేశాల కోసం ఎదురుచూడకుండా వెంటనే కాల్పులు జరపాలని తమ సైనికులకు ఆదేశాలున్నాయని డెన్మార్క్ హెచ్చరించింది. ఈ హెచ్చరిక ఇటీవలిది కాదని, 1952లోనే డెన్మార్క్ ఈ నిబంధనను రూపొందించిందని రక్షణ వర్గాలు గుర్తు చేస్తున్నాయి. దురాక్రమణ జరిగిన సందర్భంలో పైస్థాయి అనుమతుల కోసం ఎదురు చూడకుండా శత్రు సేనలపై తక్షణమే కాల్పులు జరపాలన్నది డానిష్ సైనికులకు ఉన్న స్పష్టమైన ఆదేశం. ఈ నిబంధన ఇప్పటికీ అమలులోనే ఉందని డెన్మార్క్ రక్షణ శాఖ బుధవారం డానిష్ వార్తాపత్రిక బెర్లింగ్‌స్కేకి అధికారికంగా ధ్రువీకరించింది. గ్రీన్‌లాండ్‌ను ఆక్రమించుకోవాల్సిన అవసరం ఉందని ట్రంప్ గతంలో పలుమార్లు వ్యాఖ్యానించారు. ముఖ్యంగా ఆర్కిటిక్ ప్రాంతంలో రష్యా, చైనా ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు గ్రీన్‌లాండ్ అమెరికాకు వ్యూహాత్మకంగా అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, డెన్మార్క్ తీసుకుంటున్న కఠిన వైఖరి, సైనిక నిబంధనల నేపథ్యంలో ట్రంప్ తన వ్యూహాన్ని కొంతమేర మార్చినట్లు అంతర్జాతీయ రాజకీయ వర్గాల్లో విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# మన భూములపై ఆయన ఫొటో ఏంటి?

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకపోయుంటే, ల్యాండ్ టైటిలింగ్ చట్టం పేరుతో ప్రజల భూములన్నీ తమకు నచ్చిన వారికి కట్టబెట్టేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. "నిన్నామొన్న రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు చాలా ప్రమాదకరమైన ఆలోచన చేశారు. మీ భూముల వివరాలన్నీ వారి అనుచరులు అమెరికాలో పెట్టుకున్నారు. ప్రజలు సరైన సమయంలో బ్యాలెట్ ద్వారా తగిన బుద్ధి చెప్పారు" అని అన్నారు. భూమి అంటే రైతుకు కేవలం ఆస్తి కాదని, అదొక విశ్వాసం, కుటుంబంతో పెనవేసుకుపోయిన సెంటిమెంట్ అని చంద్రబాబు పేర్కొన్నారు. కరోనా సమయంలో అందరూ సెలవులు తీసుకున్నా, దేశానికి అన్నం పెట్టే రైతుకు మాత్రం సెలవు లేదని గుర్తుచేశారు. గత పాలకుల తీరు వల్ల తాను ఎక్కడికి వెళ్లినా భూ వివాదాలకు సంబంధించిన పిటిషన్లే ఎక్కువగా వస్తున్నాయని, వాటన్నింటినీ పరిష్కరించాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. స్వర్గీయ ఎన్టీఆర్ కరణం, మునసబు వ్యవస్థను రద్దు చేసి రైతులకు మేలు చేస్తే, తెలంగాణలో పండుగ చేసుకున్నారని, కానీ మన రాష్ట్రంలో కొందరు దానిని వ్యతిరేకించారని గుర్తుచేశారు. ఇకపై భూ వివాదాలకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో రికార్డులను పక్కాగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. "తహసీల్దారు కార్యాలయంలో కాదు, గ్రామసభలు నిర్వహించి, ప్రజల మధ్యనే పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాలని ఆదేశించాను. పద్ధతి ప్రకారం రీసర్వే చేయించి, రికార్డులను ట్యాంపర్ చేయడం అసాధ్యమయ్యేలా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని వినియోగిస్తున్నాం. పాస్‌బుక్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు, మీ భూమి వివరాలన్నీ క్షణాల్లో కనిపిస్తాయి" అని వివరించారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు రూ.1.02 కోట్ల ప్రమాద బీమా

రాష్ట్రంలోని ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగుల సంక్షమానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగులందరికీ లిరూ.1.02 కోట్ల ప్రమాద బీమా (ూఎఎఅసవత్ ×అంబతీుఅఎవ)లిను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం ఈ మేరకు ఆయన అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగుల భద్రత, కుటుంబాల ఆర్థిక రక్షణే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. విధి నిర్వహణలో భాగంగా అనుకోని ప్రమాదాలు ఎదురైనప్పుడు ఉద్యోగుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకే ఈ ప్రమాద బీమా పథకాన్ని అమల్లోకి తీసుకొస్తున్నామని తెలిపారు. రూ.1.02 కోట్ల ప్రమాద బీమాను అమలు చేయడానికి రాష్ట్రంలోని ప్రముఖ బ్యాంకర్లతో ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయని, త్వరలోనే ఈ పథకం అధికారికంగా అమల్లోకి రానుందని ఆయన వివరించారు.

# మెట్రో నర్సింగ్‌కు అండగా నిలిచిన ఎమ్మెల్యే వివేక్

## రూ. 50 వేల ఆర్థిక సహాయం అందజేసిన కార్పొరేటర్ జగన్, బిఆర్ఎస్ నాయకులు





కుత్బుల్లాపూర్, నవతరం: అనారోగ్యంతో బాధపడుతున్న విలేఖరి నర్సింగ్ కు కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద గౌడ్ అండగా నిలిచారు. రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కే జగన్, బిఆర్ఎస్ డివిజన్ నాయకులు ఎమ్మెల్యే తరఫున నర్సింగ్ కుటుంబాన్ని పరామర్శించి నగదును అందజేశారు. గతంలో నర్సింగ్ అనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న వివేకానంద స్వయంగా వచ్చి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాను అండగా ఉంటానని హామీలు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కుత్బుల్లాపూర్ యూనిట్ ఆధ్వర్యంలో ఆర్థిక పరిస్థితిని మరో మారు వివరించారు. ఇందుకు స్పందించిన ఆయన వెంటనే పార్టీ కార్యకర్తలతో ఆర్థిక సహాయాన్ని పంపించారు. కార్పొరేటర్ జగన్ ఆధ్వర్యంలో నగదును నర్సింగ్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నర్సింగ్ కు సూచించారు. తమ పార్టీ విలేకరులకు ఎప్పుడు అండదండలిగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి బాబా, ఉపాధ్యక్షులు శ్రీధర్, నాయకులు సంతోష్, బి ఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ వేణు, పార్టీ నాయకులు బాబు గౌడ్, మల్లేష్, పాపిరెడ్డి, మహేందర్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన రంగవల్లుల పోటీ

## డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హవీలా



భద్రాచలం, జనవరి 9,నవతరం: సంక్రాంతి పండుగ సందర్భంగా ముందస్తుగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో విద్యార్థులకు మొదటి, రెండు, మూడు మరియు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇంటి ముందు మరియు కళాశాల పాఠశాలల్లో పరిసరాలు శుభ్రంగా చేసి కల్లాపు చల్లి అందమైన రంగవల్లులు వేయటం వలన సిరి సంపదలతో పాటు ఇంటిల్లిపాది ఆయురారోగ్య ఐశ్వర్యాలతో పదికాలాలపాటు జీవిస్తారని భద్రాచలం డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హవీలా అన్నారు. శుక్రవారం నాడు డిగ్రీ కళాశాల మరియు పీజీ కళాశాల ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తుగా విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రాంగణమంతా విద్యార్థినిలు వేసిన వివిధ రకాల రంగవల్లులతో కళకళలాడిందని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంగవల్లులు వేయటం సాంప్రదాయంతో పాటుగా సృజనాత్మకతను కూడా పెంపొందిస్తుందని రంగుల కలయిక వల్ల ముగ్గులు కొన్ని భావాలకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థినిలకు మొదటి, రెండు, మూడు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కపిల భారతి, రాగసుమ, శ్రీలత, సుధాకర్ డాక్టర్ సమీరా ఇతర అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

**సీనియర్ జర్నలిస్ట్, ప్రతిపక్షం దినపత్రిక సంపాదకులు మహ్మద్ ఫజల్ ఉర్ రహ్మాన్ మరణం బాధాకరం. తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో రహ్మాన్ కీలకంగా పని చేశారు. రహ్మాన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ... శోఖార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.**

**- కల్వకుంట్ల కవిత,**
**తెలంగాణ జాగృతి బాస్**



## జోనల్ కమిషనర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్, నవతరం: కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ను కలిశారు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్. నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి అభివృద్ధి పనులపై చర్చించారు. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ కమిషనర్ సందీప్ కుమార్ ఝా ను కలిసి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లకు సంబంధించిన ముఖ్య నాయకులతో కమిషనర్ కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమస్యలను వివరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 24 డివిజన్లకు సంబంధించిన పలు కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. వినతి పత్రం అందజేసి.. వాటి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న రోడ్డు వర్క్స్, కమ్యూనిటీ హాల్లు,పార్కుల అభివృద్ధి, మహిళా భవనాలు, కాంపౌండ్ వాల్స్, వీధి లైట్లు, డ్రైనేజి సీసి కెమెరాలు త్వరతగతిన పూర్తి చేయాలని కమిషనర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే వాటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.



## మత్తు కంటే ఆనందాన్ని ఇచ్చేది గౌరవప్రదమైన జీవితం

### :::న్యాయమూర్తి పి.శివ నాయక్

భద్రాచలం, జనవరి 9,నవతరం : తాత్కాలికంగా మత్తు కలిగించే ఆనందం కన్నా, జీవితంలో ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడు సమాజం మనకు ఇచ్చే ఆనందం కోటి రెట్లు గొప్పదని భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పి. శివ నాయక్ విద్యార్థులకు సూచించారు. గురువారం నాడు భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవలు ప్రాధికార సంస్థ నిర్వహించిన మత్తుమందుల అవగాహన, న్యాయ అవగాహన మరియు ఆరోగ్య సంక్షమ మార్గ నిర్దేశ పథకంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 5 నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా స్థానిక డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మత్తు పదార్థాలు వాడకం వలన జరిగే అనర్థాలపై వారికి విపులంగా వివరించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కే. జాన్ మిల్టన్ ,భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ దుర్గ భవాని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవదానం, శిశు మహిళా సంక్షమ అధికారి రూప, న్యాయవాది తిరుమలరావు, కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ డ్రా. ఎం.కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ పిఓ బి. సుధాకర్ రావు,అధ్యాపకులు ఎన్.హిమజ, కపిలభారతి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యటించి సమస్యలు పరిష్కరిస్తా



రోడామేస్త్రి నగర్, నవతరం: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మొదటి ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటైన కుత్బుల్లాపూర్ జోనల్ కమీషనర్ కార్యాలయంలో జోనల్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన సందీప్ కుమార్ ఝా, ఐఏఎస్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిశారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమస్తా మధుసూదన్. అనంతరం నూతనంగా ఏర్పడిన 279 రోడమేస్త్రీ నగర్ డివిజన్, శ్రీరామ్ నగర్ (బి) లో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ... అలాగే వివిధ సమస్య లపై స్థానిక బస్తీ ప్రజలతో కలిసి వినతిపత్రం ఇచ్చారు. సమస్యలపై వెంటనే స్పందించిన ఐఏఎస్ అధికారి సందీప్ కుమార్ ఝా బస్తిలలో నెలకొన్న సమస్యలపై తానే స్వయంగా బస్తిలలో పర్యటించి సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బస్తీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## ఎండీఆర్ ఫౌండేషన్ కు జ్ఞాపికను అందజేసిన రాష్ట్ర యువజన సంఘాల సమితి అధ్యక్షుడు

**సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఐ.బి బంగ్లా వద్ద స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన నేషనల్ యూత్ డే ప్రారంభోత్సవ కార్యక్రమం**

**జ్ఞాపికను అందజేసిన రాష్ట్ర యువజన సంఘాల సమితి అధ్యక్షుడు కూన వేణు**

పటాన్చెరు, నవతరం: యువతలో సేవాభావం, నాయకత్వ గుణాలు, దేశభక్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. యువతకు మార్గదర్శకుడైన స్వామి వివేకానంద ఆశయాలను ఆచరణలో పెట్టే దిశగా ఇది ఒక ప్రేరణాత్మకమైన అడుగు, యువతే దేశ భవిష్యత్తు అనే భావనను బలంగా చాటిన కార్యక్రమమన్నారు మాద్వి పృద్విరాజ్.


**ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్**

Plot No. 174 to 176, phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051. 9391221697

**చదువుకునే పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం**

బి. యన్. రెడ్డి నగర్ ఫేజ్ - 1 ఐకాం ఎదురుగా చర్లపల్లిలో 1996 సం॥లో "ద హోంఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్" అనే విద్యార్థుల వసతి గృహము స్థాపించబడినది. ఈ సంస్థ నగరంలోని దాతల సహకారంతో నడుపబడుచున్నది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమంటే బాగా చదువగలిగి ఉండి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మానేసేవారిని కూలీలుగా కార్మికులుగా మారకుండా సమాజానికి పనికివచ్చే మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని. గ్రామీణ పేద విద్యార్థులకు హైదరాబాద్ నగరంలో ఉండి చదువగలిగే ఆర్థిక స్తోమత లేనివారికి వసతి, భోజనం, పుస్తకాలు, నోట్‌పుస్తకాలు. బస్‌పాస్ మరియు పరీక్షఫీజులు కూడా చెల్లించి వారి భావి జీవితము అత్యున్నతంగా ఉండేలా తీర్చిదిద్దాలని మా ఆశయం.

ఇందులో అడ్మిషన్ పొందగలిగే విద్యార్థులకు కులము. మతము పట్టింపులు ఏమీ ఉండవు. ఇందులో చదువుకోదలచిన విద్యార్థులకు నగరంలో ఏదైనా కళాశాలలో అడ్మిషన్ పొంది ఉండవలెను మంచి మార్కులు వచ్చిన అనాథ విద్యార్థులకు తల్లి లేదా తండ్రి లేనివారికి గ్రామీణ పేద విద్యార్థులకు మేనేజ్‌మెంట్ తరఫున కళాశాల యాజమాన్యంతో సంప్రదించి వీలైతే ఏదైనా మంచి కళాశాలలో ఫ్రీ అడ్మిషన్ ఇప్పించుటకు మా వంతు కృషి చేయగలము.

ఈ సంస్థ స్థాపించిన మొదటి సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఇందులో చదివిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ అందరి మన్ననల్ని పొందుచున్నారు సుమారు 400 మంది గత 29 సం॥లలో ఈ హోమ్‌లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు

ఇందులో అడ్మిషన్ కోరకై విద్యార్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి (ఇంటర్ 1. 2. ఏదైనా డిగ్రీ ఫస్ట్ ఇయర్‌వారు) దరఖాస్తుకు అర్హులు గ్రామీణ అనాథ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది తల్లి లేదా తండ్రి లేని నిరుపేద విద్యార్థులు. పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చును. విద్యార్థులు తమ మార్కులకు సంబంధించిన మెమో. అదే విధంగా బోనోఫైడ్ సర్టిఫికేట్స్ (ప్రస్తుతం చదువుతున్న కళాశాలకు సంబంధించినది). తల్లిదండ్రులు లేనిచో మరణ ధృవీకరణ పత్రము ఆదాయం సర్టిఫికేట్ (ఎం.ఆర్.ఓ. గారిచే ధృవీకరించబడినది అయి ఉండాలి). అన్ని సర్టిఫికేట్స్ యొక్కజిరాక్స్ కాపీలను మరియు రెండు పాస్‌పోర్టుసైజు ఫోటోలను పొంత చిరునామా కలిగిన స్టాంపులు అంటించి కవరును పోస్టు ద్వారాగాని. ఇమెయిల్ ద్వారాగాని. వాట్సప్ (9391221697) ద్వారాగాని. స్వయంగా గాని పైన ఉన్న చిరునామాకు వెంటనే పంపించగలరు. పూర్తి వివరాలకుపైన నెంబర్లకు సంప్రదించగలరు.

అడ్మిషన్లు ప్రారంభమైనవి

అడ్రస్ కొరకు SCAN చేయండి

మనవి : కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు మరియు విద్యాశాఖ అధికారులు చదువుకునే పదవతరగతిలో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులను ప్రోత్సహించి మా హోం కు పంపించగలరు.

గమనిక: ఈ వసతి కేవలం బాలురుకు మాత్రమే

Bittu Digitals Aler - 8919441120



**ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్ | THE HOME FOR ORPHAN STUDENTS**

Plot No. 174 to 176, Phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051.



పదవ తరగతి పై బడిన చదువుతున్న ఇంటర్మీడియట్/ఐ.టి.ఐ/ పాలిటిక్నిక్/ డిగ్రీ/ ఇంజనీరింగ్/ పారా మెడికల్ కోర్సులు/ పి.జి కోర్సులు.

A golden Opportunity for Orphaned and underprivileged students studying Intermediate, ITI, Polytechnic, Degree, Engineering, Paramedical, or PG Courses after completing 10th class.

హైదరాబాద్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న అనాథ/ పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం.

Students Studying in Government or Private Colleges in Hyderabad are Eligible.

మానవత్వం సహృదయం గల దాతల హార్థిక, ఆర్థిక సహాయ సహకారాలతో నిర్వహించబడుచున్న సంస్థ. గత 30 సం॥లలో సుమారు 400 మంది విద్యార్థులు ఈ హోమ్‌లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు.

With the support of kind-hearted and humanitarian donors, an organization is being run since last 30years about 400plus students studied and well setteled down happily in life.

బాలురకు మాత్రమే

ఉచిత వసతి, భోజనం, బస్‌పాస్, సౌకర్యాలతో

SCAN HERE For ADDRESS

ONLY FOR BOYS

Free Accommodation
Free Meals
Free Bus Pass
Other Essential Facilities.

అడ్మిషన్ల కొరకు పైన పేర్కొన్న అడ్రస్ లో సంప్రదించగలరు.

For Addmissions
Please Contact the Address Mentioned Above

Cell: 9391221697



# కర్రే కాలైన కర్షకుడు

**(చిత్ర కవిత)**

అయ్యో.. అయ్యో...
ఓ ధనవంతులారా
ఓ దాతలారా
ఓ దానకర్ణులారా...
కోట్లకు పడగలెత్తిన
ఓ కోటీశ్వరులారా...

ఎక్కడున్నారో?
మీరెక్కడున్నారో?
మీ గుండెల్నిపిండేసే
మీ కళ్లు రెండు చెమర్చే
ఈ దుఃఖభరిత దృశ్యాన్ని
ఒక్కసారైనా చూడరేమో?

అదిగో అదిగో ఆ
బక్కచిక్కిన రైతన్నకు
ఒంటిమీద బట్టల్లేవూ
పెట్టుకున్న చిన్న గోచీకి
కట్టుకున్న కర్రనే
కాలుగా మార్చుకునో

ఎర్రటి ఎండకు ఎండుతూ
ఆకలికి అలమటిస్తూ
రక్తాన్నే స్వేదంగా చిందిస్తూ
బీడుభూముల్లో దుక్కిదున్నొ

కొండంత ఆశతో పొలంలో
విత్తనాలు చల్లే దేవరికోసరా?
పచ్చని పంటలు పండించేదెవరికోసం..?
తన జానెడు పొట్టకోసమా? కాదో

వేలాదిమంది
కడుపుల్నిఅబశ్రీశ్రీ నింపేందుకో
కోట్లాదిమంది
ఆకలి మంటలు ఆర్పేందుకో

పచ్చని పంటలు పండించే ఆ రైతన్న
పిడికిలి బిగించి రంకెలు వెయ్యడమా..?

అట్టి త్యాగమూర్తి అట్టి నిస్వార్థజివి
గిట్టుబాటు ధరలకై పోరాడడమా?
దళారీల మోసాలకు బలైపోవడమా..?

అన్నదాత ఆకలికి అలమటించడమా?
అవమానాలతో ఆత్మ క్షభతో
అప్పుల భారంతో ఆత్మహత్యలతో
అకాల మృత్యువును ఆహ్వానించడమా?

ఇదెంతటి ఘోరరా?
ఇదెంతటి అన్యాయరో?
ఓ ప్రభుత్వపాలకులారా!
ఓ అధికారులారా..! ఓ అంధులారా...!

కర్రే కాలైన
ఈ అన్నదాతపై మీకు కనికరమేదో?
కళ్ళున్నా కనలేని
ఓ సభ్యసమాజమా ఇకనైనా మేల్కో..!

ఒక కాలితో ఒక కర్రకాలుతో
విత్తనాలు ఆశతో చల్లుతున్న
ఆ అన్నదాతకు ఆ త్యాగమూర్తికి...


మీరిచ్చే కృత్రిమ కాలుకన్నా
మీరు చూపించే సానుభూతి కన్నా
మీరు పంచే ప్రేమతత్వం
మీరు అందించే మానవత్వమే మిన్న..!

**రచన: కవి రత్న**
**సాహిత్య ధీర**
**సహస్ర కవి భూషణ్**
**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ -- హైదరాబాద్**



# అయోధ్యలో చరిత్రకు ఆధునికరూపం

## రామ్‌మందిర్ మ్యూజియంతో కొత్త అధ్యాయం




హైదరాబాద్, నవతరం: అయోధ్యలో భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచానికి మరింత దగ్గర చేసే కీలక ప్రాజెక్ట్ రూపుదిద్దుకోనుంది. టాటా గ్రూప్ అయోధ్యలో 52 ఎకరాల విస్తీర్ణంలో భారీ స్థాయిలో రామ్ మందిర్ మ్యూజియంను నిర్మించనుంది. ఈ ప్రాజెక్ట్‌కు అవసరమైన భూమిని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అందించడం విశేషం. పవిత్ర నగరమైన అయోధ్య ఇప్పటికే రామ్ మందిరంతో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పుడు రాబోయే రామ్ మందిర్ మ్యూజియం ఈ నగరాన్ని కేవలం ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా, భారతీయ చరిత్ర, సంస్కృతి, కళలకు ప్రతీకగా నిలబెట్టేలా చేయనుంది. దేశ విదేశాల నుంచి వచ్చే సందర్శకులకు ఇది ఒక ప్రత్యేక అనుభూతిగా మారనుంది. ఈ మ్యూజియం ద్వారా రామాయణ ఇతిహాసం, అయోధ్య చరిత్ర, భారతీయ నాగరికత వికాసం వంటి అంశాలను ఆధునిక సాంకేతికతతో ప్రదర్శించనున్నారు. డిజిటల్ గ్యాలరీలు, ఇంటరాక్టివ్ ప్రదర్శనలు, ఆడియో విజువల్ అనుభవాల ద్వారా సందర్శకులు కథనాన్ని ప్రత్యక్షంగా అనుభూతి చెందేలా ఏర్పాట్లు ఉంటాయని సమాచారం. టాటా గ్రూప్ చేపడుతున్న ఈ ప్రాజెక్ట్ సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలుస్తోంది. లాభాపేక్ష కంటే దేశ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణే లక్ష్యంగా ఈ మ్యూజియాన్ని అభివృద్ధి చేయనున్నారు. ఇది ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ముందుకు సాగే ఆదర్శ ప్రాజెక్ట్‌గా భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే అయోధ్యలో పర్యాటక రంగానికి గణనీయమైన ఊపునిచ్చే అవకాశం ఉంది. హోటళ్లు, రవాణా, స్థానిక ఉపాధి అవకాశాలు పెరిగి, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ముఖ్యంగా యువతకు భారతీయ సంస్కృతిపై అవగాహన పెరగనుంది. మొత్తంగా చూస్తే, అయోధ్యలో నిర్మించబోయే రామ్ మందిర్ మ్యూజియం భారత సాంస్కృతిక పర్యాటకాన్ని కొత్త ఎత్తులకు తీసుకువెళ్లే మైలురాయిగా నిలవనుంది. ఇది కేవలం ఒక మ్యూజియం కాకుండా, భారత ఆత్మను ప్రపంచానికి పరిచయం చేసే సాంస్కృతిక వేదికగా మారనుంది.

# జాతీయస్థాయిలో జగిత్యాల విద్యార్థి ప్రతిభ

## నేషనల్ లెవెల్ ఖోఖో టోర్నీకి పార్థసారథి ఎంపిక



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ శివారులోని తెలంగాణ మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థి వంతడుపుల పార్థసారథి దేశవ్యాప్తంగా తన ప్రతిభను ప్రదర్శించబోతోన్నాడు. పార్థసారథి ఇటీవల మెదక్ జిల్లాలో జరిగిన అండర్-18 సబ్‌జూనియర్స్ ఖోఖో పోటీల్లో అదుతే ప్రదర్శన చేసి, బెంగుళూరులో జరగనున్న జాతీయ స్థాయి టోర్నీకి ఎంపికయ్యాడు. ప్రిన్సిపాల్ శంకర్ ఈ విశేషాన్ని తెలియజేసి, పార్థసారథి ఎంపిక కళాశాల, జిల్లా, రాష్ట్రానికి గర్వకారణం అని పేర్కొన్నారు. టోర్నీలో భాగంగా ఈనెల 3, 4 తేదీల్లో సెమీఫైనల్, ఫైనల్ పోటీలు జరుగనున్నాయి. పార్శ్వంగా, పార్థసారథికి పీఈటీ రాజేశ్ మరియు ఇతర ఉపాధ్యాయులు ప్రోత్సాహం పలికారు. విద్యార్థి ప్రతిభ, క్రమపద్ధతులు, ఆటలో మానసిక ధైర్యం ప్రతి ఒక్కరినీ ముల్లయించినట్లు వారు తెలిపారు. జాతీయ స్థాయి టోర్నీ అవకాశం యువ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుంది అని అధ్యాపకులు అభిప్రాయపడ్డారు. పార్థసారథి ఇంటర్ ఎంఈసీ మొదటి సంవత్సరం చదువుతున్నప్పటికీ, క్రీడాప్రవ ృత్తి, విద్యాభ్యాసం రెండింటినీ సమన్వయంగా నిర్వహిస్తున్నాడు. ఇది ఇతర విద్యార్థులకు మోడల్‌గా, ప్రేరణగా నిలవగలదని పాఠశాల సిబ్బంది భావిస్తున్నారు. జాతీయ స్థాయి పోటీలలో పార్థసారథి ప్రదర్శన జగిత్యాల జిల్లాకు, తెలంగాణకు ప్రతిష'ను తెస్తుందని ప్రజల్లో గర్వభావం నెలకొంది. అభిమానులు, స్థానిక వర్గాలు పార్థసారథి విజయాలను ఎదురుచూస్తూ, ఆటలో, స్కూల్ కార్యక్రమాల్లో కొనసాగించిన కృషిని ప్రశంసిస్తున్నారు.



# 2025లో రికార్డుస్థాయిలో ఆటో మార్కెట్

## 45.5 లక్షల వాహనాల విక్రయంతో దేశీయ ఆటో పరిశ్రమలో వృద్ధి

## టాప్‌లో మారుతీ, మహీంద్రా, టాటా వాహనాలు

న్యూఢిల్లీ, జనవరి 2, 2026:దేశీయ ఆటో పరిశ్రమ 2025లో అద్భుతమైన ప్రదర్శనతో నిలిచింది. గత సంవత్సరం ప్రయాణిక వాహనాల అమ్మకాలు 45.5 లక్షల యూనిట్లకు చేరి, పూర్వ సంవత్సరం 43.05 లక్షల యూనిట్లకు పోలిస్తే సుమారు ఆరు శాతం వృద్ధి సాధించింది. వాణిజ్య వర్గాల అభిప్రాయం ప్రకారం, వస్తు, సేవల పన్ను తగ్గింపు ఈ వృద్ధికి ప్రధాన కారణం అని తెలుస్తోంది.ప్రధాన కంపెనీల ప్రదర్శన2025లో మారుతీ, మహీంద్రా, టాటా, టొయోటా కిర్లోస్కర్, స్కోడా వంటి దేశీయ మరియు విదేశీ సంస్థల వాహనాల అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా భారతీయ కంపెనీలు మహీంద్రా, టాటా అద్భుతమైన విజయాన్ని సాధించాయి. ఈ వృద్ధితో హ్యుందాయ్ వంటి దక్షిణ కొరియా సంస్థ నాల్గో స్థానానికి దిగింది. మారుతీ ఎల్లప్పుడిలాగే టాప్‌లో కొనసాగింది.ఇండస్ట్రీ వర్గాల విశ్లేషణ ప్రకారం, 2025లో ఎస్యూవీ వాహనాలు ఎక్కువగా అమ్ముడై, కంపెనీలకు పెద్ద లాభం కలిగింది. చిన్న వాహనాల విభాగంలో, జీఎస్టీ తగ్గింపుతో మారుతీ దూకుడుగా ముందుకు వచ్చింది.మారుతీ వాహనాల పరిస్థితిమారుతీ ఇప్పటికే చిన్న వాహనాల ధరలను తగ్గించింది, జీఎస్టీ సవరణ కారణంగా. ఇప్పుడు ఇతర కంపెనీలు కూడా తమ వాహనాల ధరలను పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో మారుతీ కూడా ధరలను సమీక్షించి సర్దుబాటు చేయవచ్చునని సీనియర్ అధికారులు వెల్లడించారు.వాణిజ్య వర్గాల విశ్లేషణ ప్రకారం, 2026లో చిన్న వాహనాలు, ఎస్యూవీలు, మరియు కొత్త సాంకేతికత కలిగిన వాహనాల డిమాండ్ మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. ప్రధానంగా యువకులు, మధ్యతరగతి వర్గం వీటిని కొనుగోలు చేయటానికి ఆసక్తి చూపుతున్నారు.భవిష్యత్తు అంచనావాణిజ్య నిపుణులు చెప్పాలంటే, 2025లో సాధించిన 45.5 లక్షల వాహనాల విక్రయం కేవలం ప్రారంభమే. 2026లో ఎస్యూవీలు, సాంకేతికత కలిగిన చిన్న వాహనాలు, విద్యుత్ వాహనాలు ప్రధాన డ్రైవర్స్ అవుతాయి. ఇది దేశీయ ఆటో పరిశ్రమకు మరింత రికార్డు స్థాయి విక్రయాలను తీసుకురావచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.మారుతీ, మహీంద్రా, టాటా వంటి ప్రధాన కంపెనీలు తమ ఉత్పత్తులను విస్తరించి, కొత్త మోడల్స్‌ను ప్రవేశపెట్టి, మార్కెట్ ఆకట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి.

# బంగారం ధరల్లో మళ్లీ ఊపు

## తక్షణ సవరణతో పుంజుకున్న 24 క్యారెట్ రేటు

## కొనసాగుతున్న వెండి రేటు తగ్గుదల



న్యూఢిల్లీ, జనవరి 2, 2026: గత కొన్ని రోజులుగా క్రమంగా క్షీణిస్తున్న బంగారం ధరలు గురువారం మళ్లీ పుంజాయి. దేశీయ మార్కెట్లో 24 క్యారెట్ (99.9% స్వఛతే) 10 గ్రాముల రేటు ఢిల్లీలో రూ.640 పెరిగి రూ.1,38,340 గా నమోదైంది. ఇది గత మూడు రోజుల్లో రూ.4,600 తగ్గిన తర్వాత వచ్చిన పుంజుదల. హైదరాబాద్‌లో కూడా 24 క్యారెట్ బంగారం తులం రూ.170 పెరిగి రూ.1,35,060 వద్ద నిలిచింది. 22 క్యారెట్ (99.5% స్వఛతే) బంగారం 10 గ్రాముల రేటు రూ.150 పెరిగి రూ.1,23,800 గా ఉంది. విపరీతంగా పెరుగుతూ వచ్చిన వెండి ధరలో కొద్దిగా తగ్గుదల కొనసాగుతోంది. దేశ రాజధాని నగరంలో కిలో వెండి రేటు రూ.1,600 తగ్గి రూ.2,37,400 వద్ద నిలిచింది. బుధవారం కూడా రూ.2,000 తగ్గినట్లు వర్తమాన మార్కెట్ రిపోర్ట్ తెలిపింది. అయితే మంగళవారం బంగారం ఆల్‌టైమ్ హైని తాకుతూ కిలో రూ.2,41,000 వరకు ఎగబాకింది.


### అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం

అంతర్జాతీయంగా బంగారం ధరలలో కొద్దిగా ఒత్తిడి గమనించబడుతోంది. ప్రపంచ మార్కెట్లో గోల్డ్ 1 అన్స్ ధర 28 డాలర్లు తగ్గి 4,310.89 డాలర్ల వద్ద స్థిరపడింది. వెండి ధరలతో పాటు ఇతర విలువైన లోహాలపై కూడా అంతర్జాతీయ రవాణా, డిమాండ్, కరెన్సీ మార్పులు ప్రభావం చూపుతున్నాయి. గత సంవత్సరం దేశీయ మార్కెట్లో 10 గ్రాముల బంగారం ధర రూ.58,750 గా, కిలో వెండి ధర రూ.1,49,300 గా నమోదై, ఇంతవరకు తక్కువ%--%పెరుగుదలతో సరైన రీతిలో మారుతూ వస్తున్నాయి. నిపుణుల అవలోకన ప్రకారం, వైశ్విక ఆర్థిక పరిస్థితులు, డాలర్ వాల్యూమ్ మార్పులు, ప్రాముఖ్యత కలిగిన దేశాల్లో వేగంగా పెరుగుతున్న ఇన్ఫ్లేషన్ రేట్లు బంగారం ధరలపై ప్రధాన ప్రభావం చూపుతున్నాయని %ష్ట్రవం% అన్నారు.


### భవిష్యత్ ధరల ఊహలు

నిపుణులు సూచిస్తున్నారే, బంగారం కొనుగోలుదారులు ఈ ధరల ఆధారంగా జాగ్రత్తగా నిర?యాలు తీసుకోవాలి. విశ్లేషకుల ప్రకారం, ముద్రణ, నిధుల ప్రవర్తన, అంతర్జాతీయ క్రింద స్థాయిలు ధరలపై నిర?యాత్మకంగా ప్రభావితం చేస్తాయి. త్వరలో బంగారం రేటులో మరో ఊపు వచ్చే అవకాశం ఉందని, కానీ వెండి ధరలు కొనసాగింపునకు సిద్ధంగా ఉంటాయని అవగాహన కల్పించారు. ఈ తాజా మార్పులు ప్రతిరోజూ క్రమంగా బంగారం-వెండి మార్కెట్‌లపై ప్రభావాన్ని చూపుతూనే ఉన్నాయి. ట్రేడర్లు, నికర వాణిజ్య వర్గాలు, వాగ్దానం ప్రకారం, ఇప్పటి స్థిరత్వం కొంత సమయానికి కొనసాగుతుందని, కానీ సంక్షోభాల ప్రభావం వల్ల బంగారం రేటులో ఊపు-క్రయ-మార్పులు సాధారణం అని సూచించారు.

# మిశ్రమంగా ముగిసిన ఈక్విటీలు




ముంబై, జనవరి 1: దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం మిశ్రమంగా ముగిశాయి. కొత్త సంవత్సరం తొలిరోజు ట్రేడింగ్‌లో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ నష్టపోగా.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ లాభపడింది. నిజానికి ఉదయం ఆరంభంలో రెండు ఇండెక్స్‌లూ లాభాల్లోనే కదలాడాయి. అయితే సమయం గడిచినకొద్దీ మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో ఒడిదుడుకులు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే చివరకు సెన్సెక్స్ 32 పాయింట్లు లేదా 0.04 శాతం పడిపోయి 85,188.60 వద్ద నిలిచింది. మరోవైపు నిఫ్టీ 16.95 పాయింట్లు లేదా 0.06 శాతం పెరిగి 26,146.55 వద్ద స్థిరపడింది. విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసంహరణలు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ నష్టాలు.. మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. కాగా, ఫిబ్రవరి 1 నుంచి సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకాలుంటాయంటూ కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటన.. సిగరెట్ తయారీ సంస్థలైన గాడ్‌ఫ్రే ఫిలిప్స్, ఐటీసీ స్టాక్స్‌ను కుదిపేసింది. ఈ ఒక్కరోజే గాడ్‌ఫ్రే ఫిలిప్స్ ఇండియా షేర్ వాల్యూ 17.09 శాతం పతనమవగా.. ఐటీసీ షేర్ విలువ 9.69 శాతం క్షీణించింది. అలాగే బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లూ నష్టపోయాయి. అయితే బీఎస్ఈ మిడ్‌క్యాప్ 0.27 శాతం పెరిగితే, స్మాల్‌క్యాప్ 0.02 శాతం దిగింది. రంగాలవారీగా ఎఫ్ఎంసీజీ, కన్జ్యూమర్ డ్యూరబుల్స్, చమురు-గ్యాస్ షేర్లు నిరాశపర్చాయి.




# గత నెల ఎంఎఫ్‌లకు తగ్గిన గిరాకీ

న్యూఢిల్లీ, జనవరి 9 : ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్)కు గత నెలలో గిరాకీ తగ్గింది. గతంతో పోల్చితే డిసెంబర్‌లో పెట్టుబడుల ప్రవాహం 6 శాతానికిపైగా క్షణించి రూ.28,054 కోట్లకు పరిమితమైంది. మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడమే కారణమని ఇండస్ట్రీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇక మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ నిర్వహణలోని ఆస్తులు నవంబర్‌లో రూ.80.80 లక్షల కోట్లుగా ఉంటే.. డిసెంబర్‌లో రూ.80.23 లక్షల కోట్లకు దిగజారాయని శుక్రవారం ఇండస్ట్రీ సంఘం యాంఫీ విడుదల చేసిన గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. అయితే డెట్ స్కీముల నుంచి భారీగా జరిగిన పెట్టుబడుల ఉపసంహరణలకు ఇది అద్దం పడుతున్నదని యాంఫీ సీఈవో వెంకట్ ఎన్ చలసాని అంటున్నారు.

### సిప్‌లకు ఆదరణ

సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్)లకు ఆదరణ కొనసాగుతున్నది. డిసెంబర్‌లో సిప్‌ల ద్వారా రిటైల్ ఇన్వెస్టర్ల పార్టిసిపేషన్ ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.31,000 కోట్లకు చేరింది. నవంబర్‌లో ఇది రూ.29, 445 కోట్లే. ఇక ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్స్‌లోకి రూ.10,019 కోట్ల పెట్టుబడులు వచ్చాయి.



# నిర్లక్ష్యం వహిస్తే తిరుగుబాటు తప్పదు

**కుత్బుల్లాపూర్ టీయుడబ్ల్యూజే విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ హెచ్చరిక**

**అక్రిడిటేషన్ కార్డుల కోతపై ఆగ్రహం.. త్వరలో పోరాట కార్యాచరణకు సిద్ధం కావాలి**

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక**



కుత్బుల్లాపూర్, జనవరి 09, నవతరం: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయుడబ్ల్యూజే హెచ్ –143) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జర్నలిస్టుల విస్తృత స్థాయి సమావేశం సూరారం వి ఐ పి ఫంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గ అధ్యక్షులు సుధీర్ మంకాల అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షమాన్ని విస్మరిస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

### గతంలో సంక్షమం - ప్రస్తుతం నిర్లక్ష్యం

గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు అండగా నిలిచామని మారుతి సాగర్ గుర్తు చేశారు. నాడు 23 వేల అక్రిడిటేషన్ కార్డులు అందించడమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కార్పొరేట్ హెల్త్ కార్డుల ద్వారా క్యాష్‌లెస్ వైద్యం అందించిన ఘనత తమదేనని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో 42 కోట్ల సంక్షమ నిధిని ఏర్పాటు చేశారని, కానీ ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీలు ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు.

### కొత్త జీవోలతో జర్నలిస్టుల మధ్య చిచ్చు

ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త జీవోల వల్ల దాదాపు 13 వేల అక్రిడిటేషన్ కార్డులకు కోత పడిందని, ఇది జర్నలిస్టులకు తీరని నష్టమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా... కేబుల్ జర్నలిస్టులకు అన్యాయం చేయడం సరికాదు, డెస్క్ జర్నలిస్టులకు విడిగా జీవో జారీ చేసి, క్షేత్రస్థాయి జర్నలిస్టులకు వారికి మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం ప్రభుత్వం మానుకోవాలి, 252 జీవోను వెంటనే సవరించాలి, లేనిపక్షంలో హైకోర్టును ఆశ్రయిస్తాం. "జర్నలిస్టుల సంక్షమానికి కృషి చేస్తే పాలాభిషేకం చేస్తాం.. విస్మరిస్తే రోడ్లపై నిలదీస్తామని మారుతి సాగర్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ తర్వాత ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటం, ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని స్పష్టం చేశారు. పదవులను పొడిగించుకోవడంపై ఉన్న శ్రద్ధ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు.









### టీయుడబ్ల్యూజే -హెచ్ 143 కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక...

ఈ సమావేశం అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కుత్బుల్లాపూర్ టియుడబ్ల్యుజే హెచ్ 143 నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడుగా సింగిరెడ్డి కృష్ణ రెడ్డి (సూర్య), అధ్యక్షుడుగా మాదగారి సుగ్రీవుడు (సీనియర్ జర్నలిస్టు ప్రజాజ్వాల ఎడిటర్,) ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి (సీవీఆర్), కోశాధికారిగా ఎర్రోళ్ల బాబు (నమస్తే తెలంగాణ), ఉపాధ్యక్షులుగా మహేందర్ రెడ్డి (సాక్ష), బాన్సువాడ వెంకటేష్,కోడ శ్రీనివాస్ (99టీవీ), కళ్యాణ్ (నవ తెలంగాణ), సహాయ కార్యదర్శి సాయి జుట్టు, ప్రమోద్, సూర్య చందర్, ప్రసాద్, కార్యవర్గ సభ్యులు యాకూబ్, పాండురంగ, బిక్షపతి, పలనాటి శివ కుమార్ కార్యనిర్వాహక కార్యదర్శి, పెంటయ్య, సందీప్, పి. శివ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోలా వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలెపాక వెంకట్, మాజీ అధ్యక్షులు అమరేందర్, రాష్ట్ర నాయకులు ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, రవి చంద్ర, రాష్ట్ర నాయకులు శివాజీ, శ్రీనివాస్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మరియు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

### అభినందించిన డా. ఎల్లంపల్లి నర్సింలు

సూరరం విలేజ్ వీఐపీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన టీయుడబ్ల్యూజే హెచ్ 143 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ విస్తృత స్థాయి సమావేశం అనంతరం... కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు సభ్యులు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ – హెచ్ 143 అధ్యక్షులు మాదగారి సుగ్రీవుడు, గౌరవ అధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కోశాధికారి బాబు లను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, షాలువాలతో సన్మానించారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఐజేయు హెచ్ – 09 జాయింట్ సెక్రటరీ, సీనియర్ జర్నలిస్ట్, విద్యావేత్త, డా. ఎల్లంపల్లి నర్సింలు. అనంతరం మిగతా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# బహిరంగ ప్రదేశాల్లో బుర్ఖా నిషేధం దిశగా ఇటలీ కీలక అడుగు



ఆన్లైన్ డెస్క్, నవతరం: యూరప్ దేశమైన ఇటలీలో మతపరమైన దుస్తులపై మరోసారి చర్చ మొదలైంది. ఇటాలియన్ ప్రభుత్వం అన్ని బహిరంగ ప్రదేశాలలో బుర్ఖా మరియు నిఖాబ్ ధరించడాన్ని నిషేధించేలా కొత్త బిల్లును ప్రవేశపెట్టింది. ఈ బిల్లు దేశవ్యాప్తంగా వర్తించేలా రూపొందించబడినట్లు సమాచారం. భద్రత, సామాజిక సమన్వయం పేరుతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతోంది. ప్రభుత్వ వర్గాల ప్రకారం, ముఖాన్ని పూర్తిగా కప్పే దుస్తులు ప్రజా భద్రతకు అడ్డంకిగా మారుతున్నాయని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బస్సులు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి ప్రదేశాల్లో వ్యక్తుల గుర్తింపు స్పష్టంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ బిల్లు తీసుకువచ్చినట్లు వెల్లడించారు. ఇప్పటికే ఇటలీలో కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి పరిమితులు అమల్లో ఉన్నప్పటికీ, ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ బిల్లు చట్టంగా మారితే, బహిరంగ ప్రదేశాల్లో బుర్ఖా లేదా నిఖాబ్ ధరించిన వారికి జరిమానాలు లేదా ఇతర చట్టపరమైన చర్యలు ఉండే అవకాశం ఉంది. అయితే, వైద్య కారణాలు, భద్రతా హెల్మెట్లు లేదా సంప్రదాయ ఉత్సవాల్లో ఉపయోగించే ముఖావరణాలకు మినహాయింపులు ఉండవచ్చని చెబుతున్నారు. బిల్లు వివరాలపై ఇంకా పూర్తి స్పష్టత రావాల్సి ఉంది. ఇదే సమయంలో, మానవ హక్కుల సంఘాలు మరియు ముస్లిం సంఘాలు ఈ బిల్లుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. మత స్వేచ్ఛపై ఇది ప్రత్యక్ష దాడి అని, వ్యక్తిగత హక్కులను హరించే చర్యగా భావిస్తున్నామని వారు అంటున్నారు. మహిళల ఎంపిక స్వేచ్ఛను ప్రభుత్వం నియంత్రించకూడదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటలీలో ఇప్పటికే వలసదారుల అంశం రాజకీయంగా సున్నితమైనది. ఈ బిల్లు ద్వారా వలస వ్యతిరేక రాజకీయాలు మరింత బలపడుతున్నాయనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కుడిపక్ష రాజకీయ పార్టీల మద్దతుతో ఈ బిల్లు ముందుకు వస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. మొత్తంగా చూస్తే, ఇటాలియన్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బుర్ఖా నిషేధ బిల్లు దేశంలోనే కాకుండా యూరప్ అంతటా పెద్ద చర్చకు దారి తీస్తోంది. భద్రత, మత స్వేచ్ఛ, మహిళా హక్కులు వంటి అంశాల మధ్య ఈ నిర్ణయం ఎలా సమతుల్యత సాధిస్తుందో చూడాల్సి ఉంది.



# ఎండీఆర్ ఫౌండేషన్‌కు జ్ఞాపికను అందజేసిన కూన వేణు

సంగారెడ్డి, నవతరం: సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఐ.బి. బంగ్లా వద్ద స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన నేషనల్ యూత్ డే ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిత్యం సమాజ సేవలో ముందుండే ఎండీఆర్ ఫౌండేషన్ కు జ్ఞాపికను అందజేసిన రాష్ట్ర యువజన సంఘాల సమితి అధ్యక్షుడు కూన వేణు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువతలో సేవాభావం, నాయకత్వ గుణాలు, దేశభక్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. యువతకు మార్గదర్శకుడైన స్వామి వివేకానంద ఆశయాలను ఆచరణలో పెట్టే దిశగా ఇది ఒక ప్రేరణాత్మకమైన అడుగు, యువతే దేశ భవిష్యత్తు అనే భావనను బలంగా చాటిన కార్యక్రమం అన్నారు.

# ప్రజాధనంతో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తే సహించేది లేదు: బోడె రామచంద్ర యాదవ్

**పధకాల కోసం అప్పులు చేస్తూ, విగ్రహాలకువేల కోట్లు కేటాయించడం దుర్మార్గం**

**ఎన్టీఆర్‌పైప్రేమ ఉంటే, మీ సొంత డబ్బుతో, పార్టీ నిధులతో విగ్రహాలు పెట్టుకోండి**

**ప్రభుత్వం అడుగు ముందు కేస్తే,బీసీ, బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి అడ్డుకుంటాం.**

**అవసరం లేనప్పుడు చెప్పులతో కొట్టించి, అవసరం కోసం మీపార్టీ ఉనికికోసంవిగ్రహాలు పెట్టడం సిగ్గుచేటు**

**బిసి వైపార్టీఅధినేత బోడె రామచంద్రయాదవ్ ఆగ్రహం**



నవతరం: అమరావతి:అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం, స్మృతి వనం పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని, ఉద్యోగులకు నెలనెలా జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు ఇవ్వడానికే ప్రభుత్వం అప్పుల కోసం వెంపర్లాడుతోందని ఆయన విమర్శించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో, ప్రజల కష్టార్జితాన్ని కంచు విగ్రహాల రూపంలో కరిగించివేయాలని చూడటం, ప్రభుత్వ ప్రాధాన్యతలు ఎంత దిగజారిపోయాయో తెలియజేస్తోందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు....!..ఒకవైపు సంక్షమ పథకాలకు కోతలు పెడుతున్నారు. మరోవైపు అభివృద్ధికి నిధులు లేవని చెబుతున్నారు. మరోపక్క అమరావతిలో నీరు తోడేందుకుకోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నారు ఇప్పటికే మూడు లక్షల కోట్లు పైచిలుక అప్పుచేసిధోబరా ఖర్చులు చేసేందుకు మీకు ఎవరు ఇచ్చారు అధికారమనిఆయన ప్రశ్నించారు.ఇలాంటి పరిస్థితుల్లో, 3,500 టన్నుల కంచుతో, వేల కోట్ల రూపాయల వ్యయంతో భారీ విగ్రహాలు నిర్మించడం ప్రభుత్వ మూర?త్వానికి పరాకాష్ట" అని బోడె రామచంద్రయాదవ్ విమర్శించారు. "ప్రజలు కట్టే పన్నులు, ప్రభుత్వం తెచ్చే అప్పులు... ప్రజల సంక్షమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఖర్చు చేయాలి కానీ, మీ రాజకీయ ప్రయోజనాల కోసం, మీ నాయకుల విగ్రహాల కోసం కాదు. ఎన్టీఆర్‌పై మీకు నిజంగా ప్రేమ, గౌరవం ఉంటే, మీ సొంత నిధులు, మీ పార్టీకి వచ్చే విరాళాలతో విగ్రహాలు కట్టుకోండి, ఎవరూ అడ్డుకోరు. కానీ, ఒక్క రూపాయి ప్రజాధనాన్ని కూడా ఈ విగ్రహాల కోసం ఖర్చు చేయడానికి వీల్లేదు" అని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.తెలుగు వైభవం, తెలుగు తేజం అంటూ సాంస్కృతిక ముసుగులో ప్రభుత్వం చేస్తున్నది పచ్చి మోసం. నిజమైన తెలుగు వైభవం, పేదవాడి కడుపు నింపడంలో ఉంటుంది. నిజమైన తెలుగు తేజం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ఉంటుంది. నిజంగా ప్రజారాజ్యం వైద్య విద్య కోసం 5 వేల కోట్లు ఖర్చు చేయలేక ప్రైవేటు వారిని ప్రజాధనం ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టేయాలని నిర్ణయించుకున్ననేటి ప్రభుత్వం వందలాది కోట్ల రూపాయలు విగ్రహాల కోసం వెచ్చించాలి అనుకోవడం పచ్చి మూర?త్వంఅనిఆయన దుయ్యబెట్టారు. అంతేగానీ, కంచు విగ్రహాలలో కాదు. లైబ్రరీలు, నాలెడ్జ్ హబ్‌లు ఏర్పాటు చేయాలనే ఆలోచన మంచిదే అయినప్పటికీ, దానిని విగ్రహ రాజకీయాలతో ముడిపెట్టడం దురదృష్టకరం. ఆ నిధులను రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, యూనివర్సిటీలలో లైబ్రరీల అభివృద్ధికి, పరిశోధనలకు కేటాయిస్తే లక్షలాది మంది విద్యార్థులకు మేలు జరుగుతుంది" అని రామచంద్రయాదవ్ హితవు పలికారు.

ప్రజల అభిప్రాయం తీసుకుంటామని మంత్రులు చెప్పడం హాస్యాస్పదం. ఏ పేదవాడు, ఏ మధ్యతరగతి ఉద్యోగి తన పన్నుల డబ్బుతో విగ్రహాలు కట్టమని చెప్పడు. ఇది కేవలం కొందరి రాజకీయ అజెండాలో భాగం మాత్రమే. ఈ విషయంలో ప్రభుత్వం మొండిగా ఒక్క అడుగు ముందుకు వేసినా... బిసివై పార్టీ ఆధ్వర్యంలో ప్రజాధనంతో నిర్మించే విగ్రహ ఏర్పాటును అడ్డుకుని తీరుతాం. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే హక్కు ఏ ప్రభుత్వానికీ లేదు. ముందు ప్రజల కనీస అవసరాలు తీర్చండి, వారి జీవన ప్రమాణాలు మెరుగు పరచండి, అంతేగానీ విగ్రహ రాజకీయాలతో నిధులు దుర్వినియోగం చేస్తే చూస్తూ సహించేది లేదు" అనిబోడెరామచంద్ర యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ప్రకృతి సంపద రక్షణ కోసం పలాస భవిష్యత్తు కోసం పలాస జాతీయ వనరులను రక్షంచండి: డాక్టర్ అప్పలరాజు!

నవతరం: పలాస:.. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పలాస నియోజ కవర్గంలో కొండలు, గుట్టలుమాయమవుతూ,చెరువులనుకప్పిఅక్రమకబ్జాలకు పాల్పడటం ఒక అలవాటుగా మారింది.ఈ అక్రమాలకునిగ్గు తేల్చాలని, చెరువులఆక్రమణదారుల వివరాలను ప్రజల ముందుకు తీసుకురావాలని, అక్రమ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అనగా జనవరి 10వ తేదీ, ఉదయం 10:30 గంటలకు పార్టీ క్యాడర్‌తో కలిసి ప్రగతి భవన్ నుండి బయలుదేరి, అక్రమ కబ్జాలకు గురైన జగన్నాథ సాగరం పలాస నగరానికి మంచినీటి సరఫరాను వేలది ఎకరాలకు సాగునీరు అందించే ఒక సాగరం. చెరువును(పెద్ద చెరువు) పరిశీలించనున్న మాజీ మంత్రివర్యులు డాక్టర్ సీదిరి అప్పలరాజు గారులి ప్రకృతి సంపద రక్షణ కోసం,పలాస భవిష్యత్తు కోసం.. ఇది ఒక హెచ్చరిక ఇది ఒక ప్రజాఉద్యమం. మునుపెన్నడు నేటి విధానాలు జాతి సంపదను జాతి వనరులను ప్రకృతిని ఇంతలా విధ్వాంశము చేసి దోచుకోవడం జరగలేదని ప్రతి నోటా వినిపిస్తున్న మాట... ఆశిద్దాం ఆంధ్ర పాలకులు కనీసం నేటి దోపిడీలకు తగు చర్యలు తీసుకొని ప్రకృతిని జాతి సంపదను ప్రభుత్వ స్థలాలను చెరువుగర్భా లను, నదీ పరివాహక ప్రాంత స్థలాలను దోపిడీదారుల కబంధహస్తాల నుండి కాపాడి ప్రజలకు న్యాయం చేసేందుకు దృష్టి సారిస్తారని ఆశిద్దాం.




# సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతం చేయాలి






నవతరం,ఖమ్మం భద్రాద్రి జిల్లా : దమ్మపేట మండలం, గండుగులపల్లి గ్రామంలో ఉన్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పంపుల వద్ద ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రాష్ట్ర వ్యవసాయ చేనేత మార్కెటింగ్ టెక్స్టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల సిపిడి,ఆహార పౌర సరఫరాల శాఖల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పనుల ప్రస్తుత స్థితి పంపుల పనితీరు కాలువల నిర్మాణం రైతులకు సంబంధించిన అంశాలపై అధికారులు వివరించారు. ఈ ప్రాంత రైతులకు సాగునీరు త్వరగా అందించేందుకు పనులను మరింత వేగవంతం చేయాలని,ఎలాంటి ఆలస్యం లేకుండా నాణ్యంగా పూర్తి చేయాలని మంత్రులు అధికారులను ఆదేశించారు.

# నిజామాబాద్ ఎమ్మెల్సీ బరిలో మంత్రి అజారుద్దీన్?

**కవిత రాజీనామాతో ఖాళీ అయిన స్థానిక సంస్థల స్థానంపై గాంధీభవన్‌లో చర్చ**

**గవర్నర్ కోటా నియామకంపై సందిగ్ధత.. మంత్రి పదవి కోసం తప్పనిసరి ఎన్నిక**

**ఏప్రిల్ 31లోగా చట్టసభ సభ్యత్వం పొందాల్సిన అనివార్య పరిస్థితి**

**మున్సిపల్ ఎన్నికల అనంతరం ఉప ఎన్నిక నిర్వహణకు కసరత్తు**



హైదరాబాద్, జనవరి 9 : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజీనామాతో ఖాళీ అయిన నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానంలో మంత్రి అజారుద్దీన్‌ను బరిలోకి దింపాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్న అజారుద్దీన్‌ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించాలన్న సిఫార్సు పెండింగ్‌లో ఉండటంతో అధికార పార్టీ ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించింది. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆరు నెలల్లోపు అంటే ఏప్రిల్ 31 నాటికి ఆయన శాసనసభ లేదా మండలి సభ్యుడిగా ఎన్నికవ్వాల్సి ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. గత ఏడాది అక్టోబరు 31న మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అజారుద్దీన్‌కు ఏప్రిల్ నాటికి గడువు ముగుస్తుంది. గవర్నర్ కోటా నియామకంపై సుప్రీంకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉండటంతో రాజ్‌భవన్ నుంచి ఇంకా ఆమోదం లభించలేదు. ఈ నేపథ్యంలో మంత్రి పదవిని నిలబెట్టుకోవాలంటే ఎన్నికల ద్వారా చట్టసభకు వెళ్లడం ఒక్కటే మార్గం. దీంతో కవిత ఖాళీ చేసిన స్థానాన్ని అజారుద్దీన్‌కు కేటాయించి, ఆయనను మండలికి పంపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పార్టీ పెద్దలు ఆలోచిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో ప్రస్తుతం స్థానిక సంస్థల కాలపరిమితి ముగిసింది. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ ఎన్నికల అనంతరం కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో ఓటరు జాబితా రూపొందించి, నిజామాబాద్ ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీ సీట్లు సాధిస్తుందని, తద్వారా అజారుద్దీన్‌ను గెలిపించుకోవడం సులభమవుతుందని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పరిషత్ ఎన్నికలు ఆలస్యమైనా, కేవలం మున్సిపల్ ఓటర్లతోనే ఉప ఎన్నిక నిర్వహించేలా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది.



# ఆ గొంతులో ప్రేమాయణమూ.. పురాణమే!

ఆ గొంతులో మంత్రమే ఉందో
మహిమే దాగుందో..
మహత్తే ఇమిడిపోయిందో..
గమ్మత్తే నిండి
నిఖిడీకృతమైందో...
దేవగానమే ఆవిష్కృతమైందో..
మొత్తానికి ఆ గళం
స్వరరాగ గంగాప్రవాహం
గంధర్వుల ఆవాహం..!

రాముడికి రామదాసు
అయ్యప్పకి ఏసుదాసు
నగలు చేయించి నిలదీసాడేమో గోపన్న
పాటలు నీరాజనమిచ్చి
కరిగిపోయాడీ ఏసుదాసన్న..
ఆయన పాటే
శబరిగిరీశుడికి సొపాటు
ఆ పాటే ఏడుమెట్ల
అయ్యకు పవళింపు..
కోట్లాది భక్తులకు
అయ్యప్ప లీలలపై ఆకళింపు..
ఆ గొంతే భక్తిపారవశ్యాల మేళవింపు..!

ఆయన ఆవేశం మేఘసందేశం
ఆ స్వరంలో విషాదం
గాలివానలో వాననీటిలో
పడవ ప్రయాణం..
ఉమాపతి లయ విన్యాసం
దళపతి నాట్య విలాసం..!

ఘంటసాల గొంతులో
అందమైన టెక్నిక్
బాలు గళంలో
హుషారెక్కించే పిక్నిక్
ఏసుదాసు కంఠంలో
మత్తెక్కించే మేజిక్..
ఆయన పాడితే
ముద్దబంతి పూలలో
మూగబాసలు...
మూసి ఉన్న రెప్పలపై
ప్రేమలేఖలు..
పంచుకునే మనసుంటే
ప్రతి అభిమానికి
మధుమాసమె
అవుతుంది ఎల్లవేళలా..
మూగకోయిల మురిసింది
మృధుమధురంగా..
ఈ గండుకోయిల
పాడితే మనోహరంగా..!

ఎనిమిది పదులు
పైబడిన వయసు
గొంతుదేమో కుర్ర మనసు
హిందీలోనూ
ఆజ్ సె పెహలే
ఆజ్ సె జాదా..
ఊపెయ్యలేదా..
ఒక్క చిత్ చోర్ తోనే
అయిపోలేదా
జాతి మొత్తం ఫిదా..
ఒక తరం గాయకుల
నాయకుడు జేసుదాసు..
ఎన్నో తరాల భక్తులకు
అనురక్తుడు
ఈ అయ్యప్పదాసు..
మతాన్ని మించి
అభిమతాన్ని గెలిచి
సమ్మతంగా నిలిచి
గానమాధుర్యంతో
దేవుడినే భువిపైకి దించి
ఇలపై మెరిసి మురిసి
పాటల తోటలో
విరిసిన గంధర్వుడు
ఏసుదాసు..
అయ్యప్పకు బిలిపురంధరదాసు..
మన పాలి
మరో కబీర్ దాసు..!

**గంధర్వ గాయకుడు**

**కె జె ఏసుదాస్**


**జన్మదిన శుభాకాంక్షలతో..**

**ఎలిశెట్టి సురేష్ కుమార్**

**9948546286**

**7995666286**





# కోతుల బెడద నుంచి విముక్తి కల్పించిన సర్పంచ్. ఇస్లావత్ రుక్మిణి

నవతరం ఖమ్మం భద్రాద్రి జిల్లా : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండల కేంద్రంలో ప్రధాన సెంటర్ ఒకటో వార్డ్ లో గత కొంతకాలంగా కోతుల బెడద విపరీతంగా పెరిగిపోయింది.వానర మూకలు దాడి చేసి ఇళ్లపై పడి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడమే కాకుండా.. చిన్నపిల్లలు, వృద్ధులపై దాడులు చేస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఈ విషయంపై ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి పగలు రాత్రి అనే తేడా లేకుండా వాటికి బోన్లు ఏర్పాటు చేసి, సుమారు. 80 . కోతులను పట్టి వాహనంలో తరలించి దూర ప్రాంతాల అడవిలో సురక్షత ఏరియాలో వదిలారు..

# మద్యం వ్యాపారంలో సిండికేట్ సెగ!







భద్రాచలం డివిజన్‌లో ఆధిపత్య పోరు..?నవతరం ఖమ్మం భద్రాద్రి జిల్లా భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భద్రాచలం ,చర్ల, దుమ్ముగూడెం, మండలాల్లో మద్యం వ్యాపారం కాకరేపుతోంది. కొత్త టెండర్ల దక్కించుకున్న నాటి నుంచి సాఫీగా సాగుతున్న వ్యాపారంలో ఇప్పుడు 'ఆధిపత్య పోరు' మొదలైంది. లాభాల వేటలో ఒకరిపై ఒకరు పై చేయి సాధించేందుకు నిర్వాహకులు వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తుండటంతో సిండికేట్ రాజకీయాలు వేడెక్కాయి.మేమే నడుపుతాం అంటే.. మేమే!మద్యం దుకాణాల నిర్వహణలో భాగస్వాముల మధ్య సయోధ్య కుదరకపోవడమే ఈ వివాదానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. “అంగబలం, అర్థబలం మాకున్నాయి.. మేమే షాపులను నడుపుతాము“ అంటూ ప్రధాన నిర్వాహకులు భీష్మించుకుని కూర్చుంటే, ఇతర భాగస్వాములు సైతం తగ్గడం లేదు. ముఖ్యంగా చర్ల, భద్రాచలం ప్రాంతాల్లో వ్యాపార నియంత్రణ కోసం అంతర్గత పోరు ముదురుతోంది. ఒకరికొకరు సహకరించుకోకపోగా, ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఈ మద్యం వ్యాపారంలో తెలపండిన పండితుడు ఏ షాప్ యజమానులు కు చెప్పిన ఎవరు వినకపోవడంతో విసుకు చెంది మణుగూరు కి వెళ్లి వ్యాపారం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. కొత్తగా ఈ మద్యం వ్యాపారం లోకి వచ్చిన వారు ఒక్కొక్క షాపుకి 50 నుండి 100 వరకు డీడీలు కట్టి షాపులు దక్కించుకున్నామని సిండికేట్ లేకపోతే మా పెట్టుబడి కూడా మాకు రాదని తెలిసిన వారి దగ్గర చెప్పుకొని బాధపడుతున్నట్లు సమాచారం..మద్యం ప్రియులకు పండగే!నిర్వాహకుల మధ్య నెలకొన్న ఈ పోటీ మద్యం ప్రియులకు మాత్రం కలిసి వస్తోంది. ఆధిపత్య పోరులో భాగంగా కస్టమర్లను ఆకర్షించేందుకు కొన్ని చోట్ల ధరల విషయంలో పట్టింపులు లేకపోవడం, మరికొన్ని చోట్ల అదనపు సౌకర్యాలు కల్పిస్తుండటంతో మందుబాబులు ఖుషీ అవుతున్నారు. “ఇలా ఉంటేనే మాకు మేలు సిండికేట్ కాకపోతే మాకు ఈ రెండు సంవత్సరాలు ఎమ్మార్పీ ధరకే మాకు కావాల్సిన మద్యం వైన్ షాపుల్లోనే దొరుకుతుందని“ అంటూ వారు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.బెల్ట్ షాపుల జోరు..బెల్ట్ షాప్ నిర్వాహకులకు ఎమ్మార్పీ ధరకే మద్యం ఇస్తుండటంతో సిట్టింగ్ లేకుండా మద్యం సరఫరా చేస్తున్నారు. తెలిసినవారైతే సీటింగ్ సైతం కల్పిస్తున్నారు.బెల్టు షాపులకు వైన్ షాప్ నిర్వాహకులు ఎమ్మార్పీ ధరకే మద్యం ఇస్తుండటంతో ఈ వ్యాపారం ఏదో బాగుంది తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం వస్తుండటంతో. మరి కొంతమంది ఈ బెల్ట్ షాపులు పెట్టే అవకాశం ఉంది ఇప్పుడు జరిగే గొడవలకే తలలు పట్టుకుంటున్న అధికారులు.. బెల్ట్ షాపులు పెరిగితే క్రైమ్ రేట్ పెరిగి అధికారులకు లేనిపోని తలనొప్పులు వచ్చే అవకాశం ఉంది..ఈ సిండికేట్ సెగలు చివరకు ఎటు దారితీస్తాయో వేచి చూడాలి..?



# ప్రజాప్రభుత్వంలో పేదలకు చేయూత

మన మహ్మదాపూర్ గ్రామానికి చెందిన గొబ్బూరి పారిజాత ఔ/రా పరమేశ్ 50,000 రుపాయలు, మండ్ల పద్మ W/O బోయ ఎల్లయ్య 24,000 రూపాయలు, తెలుగు సంగనమోని కృష్ణయ్య 17,500 రుపాయలు, మంజూరు అయినది.మంజూరైన జవీ=ఖీ చెక్కులను ఈ రోజు పాన్ గల్ మండల కేంద్రంలో వనపర్తి జిల్లా గ్రంథలయల సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ గారు,మరియు మండల పార్టీ అధ్యక్షులు మధు సుధన్ రెడ్డి గారు, జుశ్గౌుజ రవి గారు, జుశ వీ్రా వెంకటేష్ నాయుడు గారు,మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ గారు, మరియు రాముయాదవ్ గారు, కలిసి మంజూరైన చెక్కుల ను లబ్ధిదారురాలకి అందజేశారు. మంజూరు చేయించిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి వర్యులు గౌ”శ్రీ జూపల్లి కృష్ణారావు గారికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌ”శ్రీ రేవంత్ రెడ్డి గారికి,మండల పార్టీ మరియు,గ్రామ నాయకులకు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన గ్రామ సర్పంచ్ సుగుణ రాములు గారు,ఉప సర్పంచ్ శ్యామ్ సుందర్ గౌడ్ పాల్గొన్నారు.





# పంచాయితీ కంటే పరిష్కారమే మేలు

### అమరావతి అభివృద్ధి చెందాలంటే తెలంగాణ సహకారం అవసరం

### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్



హైదరాబాద్, నవతరం: నదీ జలాల విషయంలో పక్క రాష్ట్రాలతో వివాదాలు కోరుకోవడం లేదని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నదీ జలాలకు సంబంధించి పంచాయతీ కావాలా..! నీళ్లు కావాలా..! అని అడిగితే తెలంగాణ రాష్ట్రానికి నీళ్లు కావాలని కోరుకుంటామని చెప్పారు. నదీ జలాలపై రాజకీయ ప్రయోజనం పొందాలని ప్రభుత్వం భావించడం లేదని, రాజకీయాలకు అతీతంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలోని ఈ – సిటీలో నెలకొల్పిన సుజెన్ మెడికేర్ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ జల వివాదాలను ప్రస్తావించారు. “పక్క రాష్ట్రాలతో తెలంగాణ వివాదాలను కోరుకోవడం లేదు. న్యాయస్థానాల ముందుకు లేదా మరెవరి వద్దనో పంచాయతీ పెట్టుకునే కన్నా సమస్యపై కూర్చొని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. నీటి వివాదాల విషయంలో తెలంగాణ శాశ్వత పరిష్కారం కోరుకుంటోంది. అభివృద్ధి సాధించాలంటే పక్క రాష్ట్రాల సహకారం, సయోధ్య ఉండాలి. రాజకీయాలకు అతీతంగా పరిష్కారం కోసం అందరూ సహకరించాలి..” అని పక్క రాష్ట్ర ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టులకు అడ్డంకులు సృష్టించరాదని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు విజ్ఞప్తి చేశారు. జల వివాదాలపై శాశ్వత పరిష్కారం, రాష్ట్ర ప్రయోజనాలపై వివాదాలను కోరుకోవడం లేదని, సమస్యల పరిష్కారం కోసం సహకరించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన పాలమూరు -- రంగారెడ్డి, కల్వకుర్తి, డిండి, ఎస్ఎల్బీసీ, బీమా, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ అభ్యంతరాల వల్ల పర్యావరణం, సీడబ్ల్యూసీ నుంచి సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులు, అనుమతులు కూడా రావడం లేదని, తద్వారా రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని చెప్పారు. రాజకీయ ప్రయోజనాలకన్నా ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసం ఆలోచన చేస్తున్నామని, పరస్పర సహకారం అవసరమని అన్నారు. పోర్టు కనెక్టివిటీ లేని తెలంగాణకు మచిలీపట్నం పోర్టుతో కనెక్టివిటీ కోసం 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే, రైల్వే కనెక్టివిటీతో సహా అనుమతి అడిగామని, ఆ కనెక్టివిటీని అభివృద్ధి చేయాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమని చెప్పారు. అలాగే, ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధి చెందాలంటే తెలంగాణ సహకారం అవసరం ఉంటుందని, పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలతో పరస్పర సహకారాన్ని మాత్రమే కోరుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వెళ్లాలని, చర్చల ద్వారా సమస్యల సంపూర్ణ పరిష్కారం కోసం ముందుంటామని అన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ మూడు భాగాలుగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశిస్తూ గ్లోబల్ సమ్మిట్ లో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశామని వివరించారు. తెలంగాణ ప్రపంచంలో జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూయార్క్ లతో పోటీ పడాలని సంకల్పించామని, అందులో భాగంగానే యువ పారిశ్రామిక వేత్తలు ప్రారంభించే పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రపంచ నగరాలతో పోటీ పడే విధంగా ఐటీ,



ఫార్మా, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్, డేటా సెంటర్స్ వాటిల్లో పోటీ పడగలుగుతున్నాం. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలంటే ప్రైవేటు రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రం అభివృద్ధి సాధించడానికి పారిశ్రామిక, విద్యుత్, పర్యాటక, దేవాదాయ, వైద్య రంగాల్లో ప్రభుత్వం పాలసీలు తీసుకొచ్చిందని, విద్యా రంగంలోనూ సరికొత్త పాలసీని ప్రకటించబోతున్నాం. పెట్టుబడులను ఆకర్షించడానికి పారదర్శకమైన ప్రణాళికలు రూపొందించాం. భారత్ ఫ్యూచర్ సిటీ వల్ల ఇక్కడి భూముల ధరలు పెరుగుతాయి. అభివృద్ధికి అందరూ సహకరించాలి. అందరి సహకారం ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుంది. 1995 నుంచి 2025 వరకు 30 ఏళ్ల నిరంతర శ్రమ వల్ల హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడుతోందని ముఖ్యమంత్రి చెప్పారు. జర్మన్ సాంకేతిక పరిజ్ఞానంతో దక్షణ భారత దేశంలోనే ఐవీ ఫ్లూయిడ్స్ తయారీకి సంబంధించి సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. సుజెన్ మెడికేర్ ఐవీ ఫ్లూయిడ్స్ ఉత్పత్తి యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, శాసనమండలిలో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# రేగుపండ్లు తీసుకుంటే కలిగే మార్పులు ఇవే



తీపి, పులుపు, వగరు రుచులు కలగలిసిన రేగు పండ్లు చాలా మందికి ఇష్టమైన కాలానుగుణ ఫలాలు. ఈ కాలంలో వీధుల వెంట బండ్లపై విరివిగా కనిపిస్తాయి. రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి అనేక విధాలుగా ఉపయోగపడతాయని నిపుణులు పేర్కొంటున్నారు. శరీరానికి అవసరమైన పుష్కల పోషకాలు వీటిలో లభిస్తాయని చెబుతున్నారు. మరి, రేగుపండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం. రేగుపండ్లలో శరీరానికి హానికరమైన మూలకాలను తొలగించే గుణాలు, వాపును తగ్గించే లక్షణాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఏర్పడే హానికర కణాలను అణిచివేసి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఇందులోని పీచు పదార్థం రక్షణ కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. ఫలితంగా వ్యాధులను ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది. మధుమేహం, హృదయ సంబంధ సమస్యల ముప్పు తగ్గడంతో పాటు జలుబు, జ్వరాల నుంచి కూడా రక్షణ కలుగుతుంది.

**ప్రశాంత నిద్రకు సహాయం**

రేగుపండ్లలో ఉండే సహజ పదార్థాలు మెదడును శాంతింపజేసి నిద్రను ప్రోత్సహిస్తాయి. నిద్రలేమితో బాధపడేవారికి ఇవి మంచి సహజ పరిష్కారంగా పనిచేస్తాయి. మానసిక ఒత్తిడి, ఆందోళన ఎక్కువగా ఉండేవారికి రేగుపండ్లు ఉపశమనం ఇస్తాయి. ఈ పండ్లతో తయారుచేసిన కషాయం లేదా పానీయం తీసుకోవడం వల్ల కూడా నిద్ర నాణ్యత మెరుగవుతుందని చెబుతున్నారు. రేగులోని పోషకాలు కణాల అసాధారణ పెరుగుదలను అడ్డుకునే గుణాలు కలిగి ఉంటాయి. పేగులు, గర్భాశయం, అండాశయాలు, రొమ్ము, చర్మం, కాలేయం వంటి భాగాల్లో వచ్చే కేన్సర్‌లను నివారించడంలో ఇవి సహాయపడతాయని పరిశోధనలు వెల్లడించాయి.

**జీర్ణక్రియకు మేలు**

ఈ పండ్లలో అధికంగా ఉండే పీచు పొట్ట గోడలను రక్షిస్తుంది. హానికర సూక్ష్మజీవుల పెరుగుదలని అడ్డుకుని, కడుపు పుండ్ల నుంచి కాపాడుతుంది. మంచి సూక్ష్మజీవుల వృద్ధికి తోడ్పడి జీర్ణక్రియను సజావుగా ఉంచుతుంది. కడుపులో మంట, అజీర్తి వంటి సమస్యలు తగ్గుతాయి. రేగుపండ్ల రసం నోటి పుండ్లు, గొంతు మంటకు ఉపశమనం ఇస్తుంది. ఆకలిని నియంత్రించి బరువు అదుపులో ఉంచడానికీ దోహదపడుతుంది. రక్తాన్ని శుద్ధి చేసే లక్షణాల వల్ల రేగుపండ్లు చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ముఖంపై ముడతలు, గీతలు రాకుండా చేసి చర్మాన్ని మృదువుగా ఉంచుతాయి. ముందస్తు వృద్ధాప్య లక్షణాలను తగ్గిస్తాయి. ఇందులోని పోషకాలు జుట్టు బలంగా ఉండేలా చేసి రాలడాన్ని తగ్గిస్తాయి.

**ఇతర ఆరోగ్య ప్రయోజనాలు**

రేగుపండ్లలో పొటాషియం, ఇనుము, ఫాస్పరస్ వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి హృదయ స్పందనను, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. రక్తకణాల ఉత్పత్తిని పెంచి రక్తహీనతను తగ్గిస్తాయి. కీళ్ల నొప్పులు, ఎముకల బలహీనతతో బాధపడేవారికి ఇవి ఉపశమనాన్ని ఇస్తాయి. ఎముకలను దృఢంగా ఉంచి కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చేసి మానసిక ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తాయి. కాలేయ పనితీరును మెరుగుపరచి సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. గర్భిణులకు వికారం, వాంతులు వంటి ఇబ్బందులు తగ్గించడంలో సహాయపడతాయి. మహిళలు మాసిక ధర్మ సమయంలో ఎదుర్కొనే అధిక రక్తస్రావాన్ని నియంత్రించడంలో ఇవి ఉపయోగపడతాయి.

# కేటీఆర్‌తో చిర్రా రవీందర్‌యాదవ్ భేటీ

- శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై సుదీర్ఘ చర్చ
- కేటీఆర్ దృష్టికి అక్రమ కేసుల వేధింపులను తీసుకువెళ్లిన చిర్రా రవీందర్ యాదవ్
- కాంగ్రెస్ పార్టీ కుట్రలను ఎదుర్కొని పోరాడుతున్నామని స్పష్టం
- పార్టీ అండగా ఉంటుందని కేటీఆర్ హామీ
- భారాస శ్రేణులపై నమోదైన కేసుల వివరాలు, తాజా పరిణామాలను వివరించిన యువనేత చిర్రా
- నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు కేటీఆర్ కి వివరించిన చిర్రా రవీందర్ యాదవ్
- శేరిలింగంపల్లిలోని అన్ని డివిజన్ లో భారాసదే గెలుపు
- కేటీఆర్ నాయకత్వంలో విజయబావుట ఎగరవేస్తాం
- శేరిలింగంపల్లి యువ నాయకులు, భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి

హైదరాబాద్, నవతరం: భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ విస్తృత కార్యక్రమాలను కేటీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ వివరించారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు వివరాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలోని పరిస్థితులను కేటీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ వివరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక భారాస నేతలను అక్రమ కేసులతో వేధిస్తుండటాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. అన్యాయంగా కేసులు నమోదు చేయించి పార్టీ కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తున్నారని, కాంగ్రెస్ నేతలు చేస్తున్నకుట్రలను వివరించారు. అక్రమ కేసులపై పోరాడేందుకు పార్టీ అండగా ఉంటుందని చిర్రా రవీందర్ యాదవ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోవద్దని సూచించినట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు. అనంతరం పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలను కేటీఆర్ దృష్టికి చిర్రా రవీందర్ యాదవ్ తీసుకువెళ్లినట్లుగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో భారాస పార్టీ శేరిలింగంపల్లిలోని అన్ని డివిజన్ లను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో విజయబావుట ఎగరవేస్తామని చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు.



# సంక్రాంతి వినోదానికి చిరునామా

**ఈ సంక్రాంతికి 'అనగనగా ఒక రాజు' చిత్రంతో వినోదాల విందును పంచడానికి సిద్ధమవుతున్నారు నవీన్ పొలిశెట్టి. ఆయన కథానాయ కుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి మారి దర్శకత్వం వహిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నది. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందరరేగా మంగళవారం 'రాజుగారి పెళ్లి రిసెప్షన్ వేడుక' పేరుతో ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుకలో నాయ కానాయికలు నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి నూతన వధూవరుల గెటప్‌లో వేదికపై సందడి చేశారు. నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ 'సంక్రాంతి సినిమా అంటేనే వినోదం. అందులో ఓ వైబ్ ఉంటుంది. ఇంటిల్లిపాది కలిసి చూసేలా ఆద్యంతం సంపూర? హాస్యంతో ఈ సినిమా తీశాం. ఈ సంక్రాంతి బరిలో నిలుస్తున్న చిత్రాలన్నీ విజయం సాధిం చాలని, తెలుగు సినిమా సౌండ్ ప్రపంచవ్యాప్తంగా వినిపించాలని కోరు కుంటున్నా' అన్నారు. ఇది తనకు మూడో సంక్రాంతి చిత్రమని,**



**చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లా అలరిస్తుందని కథానాయిక మీనాక్షి చౌదరి తెలిపింది. ఈ చిత్రానికి సంగీతం: మిక్కీ జే మేయర్, నిర్మాణ సంస్థ: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, దర్శకత్వం: మారి.**









Navataram Telugu Daily Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747,
Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State
Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com